RNI Regd. No. TELTEL/2023/86207

# గరుడ వార్త

తెలుగు దినపత్రిక

www.garudavarthanews.com
www.garudavarthanews.in

మేడ్చల్ మల్కాజ్గిరి సంపుటి : 2 సంచిక : 110 గురువారం, మే 30, 2024 పేజీలు : 4


### లోయలో పడిన బస్సు: 28 మంది మృతి

బలూచిస్థాన్: పాకిస్థాన్ దేశం బలూచిస్థాన్ ప్రావిన్స్‌లోని వాషుక్ జిల్లాలో బుధవారం ఉదయం బస్సు లోయలో పడింది. ఈ ప్రమాదంలో 28 మంది మృతి చెందగా 22 మంది తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రులను బసిమా సివిల్ ఆస్పత్రికి తరలించారు. గ్వాదర్ నుంచి క్వెట్టాకు వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. పోలీసులు, అధికారులు ఘటనా స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. బస్సు ముందు టైర్ పేలడంతో అదుపు తప్పి లోయలోకి పడిపోయిందని పోలీసులు ప్రాథమిక అంచనాకు వచ్చారు.

## నవీన్ పట్నాయక్ ఆరోగ్యం క్షీణత వెనుక...

# కుట్ర

### :ప్రధాని మోడీ



ఒడిశాలో ప్రభుత్వాన్ని బిజెపి ఏర్పాటు చేసేటట్లయితే ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ ఆరోగ్య స్థితి 'అకస్మాత్తుగా' క్షీణించడం వెనుక కారణం నిర్ధారణకై ప్రభుత్వం ఒక కమిటీని ఏర్పాటు చేస్తుందని ప్రధాని నరేంద్ర మోడీ బుధవారం వాగ్దానం చేశారు. నవీన్ ఆరోగ్యం క్షీణత వెనుక 'కుట్ర' ఉండవచ్చునని ఆయన సూచించారు. బారిపదలో ఒక ఎన్నికల ర్యాలీలో ప్రధాని మోడీ ప్రసంగిస్తూ, 'పట్నాయక్ ఆరోగ్యం హఠాత్తుగా క్షీణించడం వెనుక ఏదైనా కుట్ర ఉన్నదా? పట్నాయక్ తరఫున ప్రభుత్వాన్ని ప్రస్తుతం నడుపుతున్న లాబీ ఆయన ఆరోగ్యం అకస్మాత్ క్షీణతకు బాధ్యురాలా?' అని అడిగారు. 'ప్రస్తుత అసెంబ్లీ ఎన్నికల అనంతరం ఒడిశాలో ప్రభుత్వాన్ని బిజెపి ఏర్పాటు చేసేటట్లు అయితే పట్నాయక్ ఆరోగ్యం క్షీణత వెనుక కారణం నిర్ధారణకు ఒక కమిటీని ఏర్పాటు చేస్తుంది' అని మోడీ తెలిపారు. తమిళనాడుకు చెందిన, పట్నాయక్‌కు సన్నిహితునిగా భావిస్తున్న బిజెడి నేత వికె పాండియన్‌ను దృష్టిలో పెట్టుకుంటూ, 'మొత్తం ఒడిశా ఒక ఒడియా ముఖ్యమంత్రిని కోరుకుంటున్నది' అని మోడీ చెప్పారు. 'ఒడిశాలో బిజెడి 25 ఏళ్ల పాలనకు స్వస్తి పలకాలని రాష్ట్ర ప్రజలు నిశ్చయించారు' అని ఆయన తెలిపారు. తన హయాంలో భారత ఆర్థిక వ్యవస్థ గడచిన 10 సంవత్సరాల్లో 11వ స్థానం నుంచి ఐదవ స్థానానికి పెరిగిందని మోడీ స్పష్టం చేశారు. ఒడిశా సిఎం చేతి కదలికలను కూడా పాండియన్ నియంత్రిస్తున్నారని అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ ఆరోపించిన మరునాడు పట్నాయక్ ఆరోగ్య స్థితిపై ప్రధాని ఆ వ్యాఖ్య చేశారు. ఒక సమావేశంలో ఉపన్యాసం ఇస్తుండగా పట్నాయక్ చేయి వణుకుతుండగా దానిని ఒక బల్లపై పాండియన్ ఉంచడాన్ని చూపుతున్న ఒక వీడియోను హిమంత శర్మ 'ఎక్స్' పోస్ట్‌లో పంచుకుంటూ, 'ఇది చాలా బాధపెట్టే వీడియో. నవీన్ బాబు చేతి కదలికలను సైతం వికె పాండియన్ నియంత్రిస్తున్నారు' అని పేర్కొన్నారు. తమిళనాడులో పుట్టిన పాండియన్ ఢిల్లీలో చదువుకుని పంజాబ్ కేడర్ ఐఎఎస్‌అధికారిగా తన కెరీర్‌ను ఆరంభించారు. ఆయన ఒడియా మహిళను వివాహం చేసుకున్న తరువాత ఒడిశా కేడర్‌కు మారారు. బిజెపి ఆయనను ఒడిశా రాజకీయాల్లో 'అన్య ప్రాంతీయుని'గా పేర్కొంటున్నది. కాగా, శర్మ వ్యాఖ్యపై పట్నాయక్ ఒక వీడియో సందేశంలో స్పందిస్తూ, 'సమస్యలు కానివాటిని సమస్యలుగా బిజెపి చేస్తుంటుందని నా విశ్వాసం, వారు నా చేతులపై చర్చిస్తున్నారు. అది కచ్చితంగా పని చేయదు' అని అన్నారు.

## తెలంగాణ చిహ్నం, గీతంపై...

# సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష



హైదరాబాద్: రాష్ట్ర చిహ్నం తుది రూపుపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సమీక్ష చేశారు. బుధవారం జూబ్లీహిల్స్ లోని సీఎం నివాసంలో జరిగిన ఈ సమీక్షలో కళాకారుడు రుద్ర రాజేశం, మంత్రి జూపల్లి కృష్ణారావు, ప్రొఫెసర్ కోదండరాం, అద్దంకి దయాకర్, జేఏసీ నేత రఘు, వేం నరేందర్ రెడ్డి, కొందరు ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. తెలంగాణ పోరాటం, అమరుల త్యాగాలు ప్రతిబింబించేలా రాష్ట్ర చిహ్నాన్ని రూపొందితస్తున్నారు. ఇక, రాష్ట్ర గీతం రూపకల్పనపై కవి అందెశ్రీ, సంగీత దర్శకుడు ఎంఎం కీరవాణిలతో సమావేశమైన సీఎం రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్కలు సమీక్ష నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర గీతం రూపకల్పన తుది దశకు చేరుకున్నట్లు కీరవాణి తెలిపారు. ఆవిర్భావ వేడుకల్లోనే తెలంగాణ గీతం, లోగోను ఆవిష్కరించనున్నారు.

# రామభక్తులు... విపక్ష రావణుల నడుమే ఈ ఎన్నికల పోరు

న్యూఢిల్లీ: ఈ లోక్‌సభ ఎన్నికలు అయోధ్య రామభక్తులకు, వారిపై తూటాలకు దింపిన వారికి మధ్య పోటీగా మారాయని కేంద్ర హోం మంత్రి అమిత్ షా వ్యాఖ్యానించారు. ఎన్నికల ప్రచారదశల్లో అత్యంత జాగ్రత్తగా మాట్లాడాలని ఎన్నికల సంఘం హెచ్చరికలు వెలువరించిన తరువాత హోం మంత్రి ఉత్తరప్రదేశ్‌లో బుధవారం నాటి ఎన్నికల సభలలో ఘాటుగా మాట్లాడారు. ఇవి మామూలు ఎన్నికలు కావని, అయోధ్యలో రామాలయనిర్మాణానికి పాటుపడ్డ వారు ఒక వైపు, వారిపై కాల్పులకు ప్రేరేపించిన వారొక్కరు బరిలో నిలిచారని చెప్పారు.



డియోరియాలో బిజెపి అభ్యర్థి శశాంత్ మణి త్రిపాఠీ విజయానికి అమిత్ షా బిజెపి తరఫున ప్రచారం సాగించారు. విపక్షాలు అయోధ్యలో రామాలయ నిర్మాణానికి 70 ఏండ్ల పాటు అడ్డుగా మారారని తెలిపారు. ప్రధాని మోడీ ప్రమేయంతోనే అయోధ్యలో రామాలయం ఉనికిలోకి వచ్చిందన్నారు. 1990లో ములాయం సింగ్ యాదవ్ సిఎంగా ఉన్నప్పుడు కరసేవకులపై కాల్పుల విషయాన్ని ఎన్నికల ప్రచారంలో ప్రస్తావించిన అమిత్ షా సమాజ్‌వాది పార్టీ ప్రవమాదకరమైనదని తెలిపారు. కాంగ్రెస్‌కు , సమాజ్‌వాది పార్టీ నేతలకు వారిపై వారికే నమ్మకం లేదని, ఎన్నికలలో ఓటమి పాలయినప్పుడల్లా వారు ఇవిఎంలపై నిందలు మోపడం జరుగుతుందని విమర్శించారు. ఇప్పుడు జూన్ 4వ తేదీన కూడా ఇదే జరుగుందన్నారు. ఆ రోజు ఇద్దరు యువరాజులు (రాహుల్, అఖిలేష్ యాదవ్) కూడబలుక్కుని విలేకరుల సమావేశం పెడుతారు. తమ ఓటమికి కారణం ఎవిఎంలే అని మరోసారి నిందిస్తారని, ఆ రోజు జరిగేది ఇదే అని అంతకు ముందు మహారాజ్‌గంజ్‌లో పార్టీ అభ్యర్థి పంకజ్ చౌదరి విజయానికి జరిగిన సభలో చమత్కరించారు. ప్రతిపక్షాలకు ప్రధాని అభ్యర్థి లేరని, వారికి ఐదేళ్లలో ఐదుగురు ప్రధాను ఉంటారని వ్యాఖ్యానించారు. ఇదేమన్నా కిరాణాకొట్టా? 130 కోట్ల మందితో కూడిన దేశం, బహుళ ప్రధానుల పద్ధతి చెల్లనేరుతుందా? వారి పరాజయం తప్పదు, ఇవిఎంలపై నిందలూ తప్పవని స్పష్టం చేశారు.


# మోడీ ధ్యానం కోసం భారీ భద్రతా ఏర్పాట్లు

**కన్యాకుమారి:** ప్రధాని నరేంద్ర మోడీ సందర్శనను పురస్కరించుకుని కన్యాకుమారిలో భారీ ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఆయన భద్రత కోసం 2,000 మంది పోలీసులు, వివిధ భద్రతా ఏజెన్సీలతో మోహరించనున్నారు. స్వామి వివేకానంద రాక్ మెమోరియల్ వద్ద ధ్యానం చేసేఉందకు ప్రాని మోడీ గురువారం కన్యాకుమారి రానున్నారు. 2019లో కూడా ఎన్నికల ప్రచారం ముగిసిన అనంతరం ప్రధాని మోడీ కేదార్‌నాథ్ గుహలో ధ్యానంలో కూర్చున్నారు. మే 30న లోక్‌సభ ఎన్నికల ప్రచారం పరిసమాప్తం అయిన సందర్భంగా ప్రధాని మోడీ వివేకానంద రాక్ మెమోరియల్ వద్ద ధ్యానం చేస్తారని బిజెపి నాయకులు తెలిపారు. మే 30 సాయంత్రం నుంచి జూన్ 1వ తేదీ సాయంత్రం వరకు ధ్యాన మండపం వద్ద 45 గంటల పాటు ధ్యానం చేస్తారని వారు తెలిపారు. ప్రఖ్యాత హిందూ ధర్మ ప్రచారకుడు, సాధువు స్వామి వివేకానంద ఈ ధ్యాన మండపంలోనే భారత మాత గురించి తన దార్శనికతను పొందారని ప్రజలు విశ్వసిస్తారు. మోడీ కన్యాకుమారి సందర్శనను పురస్కరించుకుని భద్రతను కట్టుదిట్టం చేశారు. రాక్ మెమోరియల్, బోట్ జెట్టీ, హెలిప్యాడ్, ప్రభుత్వ అతిథి గృహం వద్ద భద్రతా ఏర్పాట్లను తిరునల్వేలి రేంజ్ డిఐజి ప్రవేష్ కుమార్, ఎస్‌పి ఇ సుందరవదనం బుధవారం పర్యవేక్షించారు. ప్రధానికి చెందిన ప్రత్యేక భద్రతా బృందం కూడా ధ్యాన మండపం చేరుకుని భద్రతా ఏర్పాట్లను తనిఖీ చేసింది. హెలికాప్టర్ ల్యాండింగ్ పరీక్షలను కూడా జరిపింది. అంతర్జాతీయ పర్యాటక పటంలో ఉన్న కన్యాకుమారి, చుట్టుపక్కల దాదాపు 2,000 మంది పోలీసు సిబ్బందితో భద్రతా ఏర్పాట్లను చేపట్టారు.



## అరెస్టును సవాల్ చేసిన బిభవ్ కుమార్..

# స్వాతి మాలివాల్‌పై దౌర్జన్యం కేసు




న్యూఢిల్లీ: ఢిల్లీ ముఖ్యమంత్రి నివాసంలో ఈ నెల ప్రథమార్ధంలో ఆప్ ఎంపి స్వాతి మాలివాల్‌పై దౌర్జన్యం ఆరోపణ సందర్భంగా తన అరెస్టును సవాల్ చేస్తూ సిఎం అర్వింద్ కేజ్రీవాల్ సన్నిహిత సహాయకుడు బిభవ్ కుమార్ బుధవారం ఢిల్లీ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. తన అరెస్టు అక్రమమని, క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ (సిఆర్‌పిసి) సెక్షన్ 41ఎ నిబంధనల ఉల్లంఘన అని, చట్టానికి వ్యతిరేకమని ప్రకటించవలసిందని బిభవ్ కుమార్ తన పిటిషన్‌లో కోరారు. తన 'అక్రమ' అరెస్టుకు 'సముచిత పరిహారం' ఇవ్వాలని, తన అరెస్టు నిర్ణయంలో ప్రమేయం ఉన్న దోషులైన అధికారులపై శాఖానుగత చర్య తీసుకోవాలని కూడా ఆయన కోరారు. బిభవ్ కుమార్ బెయిల్ అభ్యర్థనను ఢిల్లీలోని ఒక సెషన్స్ కోర్టు సోమవారం తిరస్కరించింది.

ఎఫ్‌ఐఆర్ దాఖలులో మాలివాల్ 'ముందస్తు ప్రమేయం' ఉన్నట్లు కనిపించడం లేదని, ఆమె ఆరోపణలను 'తోసిరాజనలేం' అని కోర్టు స్పష్టం చేసింది. ఈ నెల 13న సిఎం అధికార నివాసంలో తనపై బిభవ్ కుమార్ దౌర్జన్యం చేశారని రాజ్యసభ ఎంపి స్వాతి మాలివాల్ ఆరోపించారు. కుమార్‌ను ఈ నెల 18న అరెస్టు చేశారు. ఒక మేజిస్ట్రేట్ కోర్టు అదే రోజు కుమార్‌ను ఐదు రోజుల పాటు పోలీస్ కస్టడీకి పంపింది.

# కేజ్రీవాల్‌కు భారీ షాక్....

## బెయిల్ పొడిగింపు పిటిషన్ విచారణకు సుప్రీం నిరాకరణ

న్యూఢిల్లీ: ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు భారీ షాక్ తగిలింది. తనకు ఇచ్చిన మధ్యంతర బెయిల్‌ను మరో ఏడు రోజులు పొడిగించాలంటూ సుప్రీంకోర్టులో కేజ్రీ పిటిషన్ వేసిన విషయం తెలిసిందే. అయితే కేజ్రీవాల్ చేసిన విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకునేందుకు సుప్రీం నిరాకరించింది. ఆయన వేసిన పిటిషన్‌పై విచారణ చేపట్టబోమని బుధవారం స్పష్టం చేసింది. రెగ్యులర్ బెయిల్ కోసం ట్రయల్ కోర్టును ఆశ్రయించేందుకు కేజ్రీవాల్ ఇదివరకే అవకాశం ఇచ్చినందున ఈ పిటిషన్‌ను విచారించడం సాధ్యం కాదని కోర్టు రిజిస్ట్రీ తెలిపింది. అంతకుముందు కేజ్రీ చేసిన అభ్యర్థనను అత్యవసరంగా విచారించేందుకు సుప్రీంకోర్టు నిరాకరించిన విషయం తెలిసిందే. పిటిషన్‌ను ఎప్పుడు విచారించాలన్న అంశంపై సీజేఐ చంద్రచూడ్ నిర్ణయం తీసుకుంటారని సుప్రీంకోర్ట్ వెకేషన్ బెంచ్ మంగళవారం వెల్లడించింది. ఈ పిటిషన్‌ను మధ్యంతర బెయిల్‌ను విచారిస్తున్న బెంచ్ ఉన్నప్పుడు గతవారమే ఎందుకు దాఖలు చేయలేదని కోర్టు ప్రశ్నించింది. కాగా, లిక్కర్ పాలసీ కేసులో మనీలాండరింగ్ ఆరోపణలపై మార్చి 21న కేజ్రీవాల్‌ను ఈడీ అధికారులు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. తన అరెస్ట్‌ను సవాల్ చేస్తూ కేజ్రీవాల్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. దానిపై విచారణ ఆలస్యమవుతుండటంతో ఎన్నికల్లో ప్రచారం నిర్వహించుకునేందుకు మధ్యంతర బెయిల్ ఇవ్వాలని అభ్యర్థించారు. దీంతో సర్వోన్నత న్యాయస్థానం మే 10న కేజ్రీవాల్‌కు మధ్యంతర బెయిల్



మంజూరు చేసింది. జూ 1 వరకూ బెయిల్ మంజూరు చేసింది. ఇక జూన్ 2న ఆయన లొంగిపోవాల్సి ఉంది. అయితే, తీవ్రమైన అనారోగ్య కారణాల దృష్ట్యా తనకు ఇచ్చిన మధ్యంతర బెయిల్‌ను మరో 7 రోజులు పొడిగించాలని కోరుతూ కేజ్రీవాల్ సుప్రీంకోర్టులో మరో పిటిషన్ వేసిన విషయం తెలిసిందే. తనకు అత్యధిక షుగర్ ఉంది. హై కెటోన్లు, బ్లడ్ గ్లూకోస్ మోతాదులు, ఉన్నట్లుండి 6 నుంచి 7 కిలోల బరువు తగ్గడం, ప్రాణాంతక పరిస్థితులు వంటివి ఉన్నందున తన బెయిల్ పొడిగించాలని కేజ్రీవాల్ సుప్రీంకోర్టులో శుక్రవారం పిటిషన్ వేశారు. అయితే ట్రయల్ కోర్టు అవకాశం ఉన్నప్పుడు సుప్రీంకోర్టుకు ఎందుకు అని పేర్కొంటూ పిటిషన్ అర్హతను ప్రశ్నించారు.

## కాంగ్రెస్ పెద్దల ఒత్తిడితో ఫోన్ ట్యాపింగ్ కేసు

# నీరుగార్చవద్దు

### : లక్ష్మణ్

ఢిల్లీ: ఫోన్ ట్యాపింగ్ విషయంలో కెసిఆర్ ప్రభుత్వం దేశద్రోహానికి పాల్పడిందని బిజెపి ఎంపి లక్ష్మణ్ తెలిపారు. ఢిల్లీలోని బిజెపి ఎంపి లక్ష్మణ్ మీడియా సమావేశంలో మాట్లాడారు. వ్యక్తిగత స్వేచ్ఛను హరించే హక్కు కెసిఆర్ ప్రభుత్వానికి ఎవరిచ్చారని, ఫోన్ ట్యాపింగ్‌పై రేవంత్ ప్రభుత్వం ఎందుకు మెతక వైఖరి ప్రదర్శిస్తోందని అడిగారు. కాంగ్రెస్ పెద్దల ఒత్తిడితో కేసును నీరుగార్చవద్దని సూచించారు. గత పది సంవత్సరాల నుంచి పోలీస్ వ్యవస్థ బిఆర్‌ఎస్ నాయకులకు అనుకూలంగా పని చేసిందని, ప్రతిపక్ష నేతల ఫోన్లను ట్యాప్ చేసిందని ఎంపి లక్ష్మణ్ మండిపడ్డారు. అటు బిజెపి, ఇటు కాంగ్రెస్ నాయకులను ఫోన్లు ట్యాప్ చేయడంతో పాటు ఆర్థిక వనరులను దెబ్బతీసిందని దుయ్యబట్టారు. వాంగ్మూలంలో హరీష్ రావు, బిఆర్‌ఎస్ అధినేత కెసిఆర్ పేర్లు బయటకు వస్తే ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని రేవంత్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రైతు రుణమాఫీ డిసెంబర్ 9 నుంచి అగష్టు 15కు వాయిదా వేయడంతో తెలంగాణ ప్రజలు సహించడం



లేదన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ఐదు సంవత్సరాలు కొనసాగాలని, హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేశారు. దేశ వ్యాప్తంగా కాంగ్రెస్ కనుమరుగైపోయిందని, రాష్ట్రంలో బిఆర్‌ఎస్ పరిస్థితి కూడా అలాగానే ఉందన్నారు. దేశంలో ఇండియా కూటమికి సీట్లు గెలుచుకొని ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే పరిస్థితులు లేవన్నారు. దేశంలో కాంగ్రెస్ 40 లోక్ సభ స్థానాలు గెలిచే పరిస్థితి లేకపోవడంతో ప్రభుత్వాన్ని ఎలా ఏర్పాటు చేస్తుందని ఎంపి లక్ష్మణ్ ప్రశ్నించారు.

## సంపాదకీయం

# పర్వతారోహణ క్రీడకు ఆదరణ...!

1953 న్యూజీలాండ్కు చెందిన 'సర్ ఎడ్మండ్ హిల్లరీ', నేపాల్కు చెందిన 'టెన్సింగ్ నారే షెర్పా' ద్వయం తొలిసారి అత్యంత ఎత్తైన మౌంట్ ఎవరెస్ట్ పర్వాతాన్ని అధిరోహించి పర్వతారోహణ క్రీడా ప్రపంచ చరిత్రలో రికార్డు సృష్టించారు. 2008లో ప్రఖ్యాత పర్వతారోహకులు ఎడ్మండ్ హిల్లరీ తుది శ్వాస విడిచిన వేళ ఈ చారిత్రాత్మక ఘటనకు గుర్తుగా 29 మే 2008 నుంచి నేపాల్ ప్రభుత్వం 'అంతర్జాతీయ ఎత్తైన ఎవరెస్టు పర్వతం సముద్ర మట్టానికి 8,848, 86 మీటర్ల (29,031.7 " అడుగులు) ఎత్తున ఉన్నది. మౌంట్ ఎవరెస్టు పర్వతాన్ని నేపాలీలు 'సగరమతా' అని అలాగే టిబెటన్లు 'చోమోలున్గమా' పర్వతమని పిలుస్తారు. 1830- 43 శ్రీ మధ్య తొలిసారి సర్వే చేసిన భారత సర్వేయర్ జనరల్ 'సర్ జార్జ్ ఎవరెస్ట్' ఈ పర్వతాన్ని గుర్తించారు. వారి స్మారకార్థం ఈ పర్వతానికి 'ఎవరెస్ట్' అని నామకరణం చేశారు. అంతర్జాతీయ ఎవరెస్ట్ దినం వేదికగా పర్వతారోహకులు, ఔత్సాహిక పర్యాటక సంస్థలు పర్వతారోహణ క్రీడ పట్ల అవగాహన కల్పిస్తూ సదస్సులు, కార్యశాలలు ప్రదర్శనలు, ఆసక్తికర పోటీలు నిర్వహిస్తారు. హిమాలయాల్లోని 'మహాలంగూర్ హిమల్' సబ్-రేంజ్లో అత్యంత ఎత్తైన ఎవరెస్టు పర్వతం చైనా-నేపాల్ సరిహద్దుల్లో ఉన్నది. ఎవరెస్ట్ పర్వతారోహణలో ప్రతికూల వాతావరణం, బలమైన గాలులు, అవలాంచ్ ప్రమాదాలు, అల్టిట్యూడ్ సిక్నెస్, మంచు చెరియలు విరిగి పడడం లాంటి ప్రాణాంతక ప్రమాదాలు ఉ 1 ఎవరెస్ట్ దినం' జరుపు కోవడం ఆనవాయితీగా మారింది. ప్రపంచంలోనే అత్యంత ఎటాయి. 2019 గణాంకాల ప్రకారం 306కు పైగా ఎవరెస్ట్ పర్వతారోహకులు అధిరోహించాలనే ప్రయత్నాలలో ప్రాణాలు విడవడం, అలాంటి సాహసికుల పార్థివ దేహాలు ఆ మంచు కొండల్లోనే కలవడం జరిగింది. ఆక్సీజన్ బాటిల్ వెంట ఉ న్నప్పటికీ పర్వతారోహకులు వాంతులు, అలసట, వికారం, హిమఘాతం (ఫ్రోస్బైట్), అల్పోష్ణస్థితి లాంటి పలు అనారోగ్యాల పాలు అవుతారు. పర్వతారోహణాన్ని పూర్తి చేసి గర్వంగా దిగువకు వచ్చిన వారు పలు శారీరక, మానసిక బలహీనతలతో బాధ పడడం సాధారణంగర్వంగా దిగువకు వచ్చిన వారు పలు శారీరక, మానసిక బలహీనతలతో బాధ పడడం సాధారణంగా జరుగుతుంది. నేటి వరకు 4,042 మంది పర్వతారోహకులు ఎవరెస్టు అధిరోహించగా, అందులో 635 మంది మహిళలు కూడా ఉన్నారు. పర్వతారోహణకు అనేక మాసాల శిక్షణ, తయారీ మరియు సమయాన్ని వెచ్చించాల్సి ఉంటుంది. ఎవరెస్ట్ శిఖరాన్ని అధిరోహించుటకు దాదాపు 65,000 డాలర్ల రుసుము, ఖరీదైన పరికరాలు అవసరం అవుతాయి. హిమాలయాల్లోని 'మహాలంగూర్ హిమల్' సబ్-రేంజ్లో అత్యంత ఎత్తైన ఎవరెస్టు పర్వతం చైనా-నేపాల్ సరిహద్దుల్లో ఉన్నది. ఎవరెస్ట్ పర్వతారోహణలో ప్రతికూల వాతావరణం, బలమైన గాలులు, అవలాంచ్ ప్రమాదాలు, అల్టిట్యూడ్ సిక్నెస్, మంచు చెరియలు విరిగి పడడం లాంటి ప్రాణాంతక ప్రమాదాలు ఉ 1 ఎవరెస్ట్ దినం' జరుపు కోవడం ఆనవాయితీగా మారింది. ప్రపంచంలోనే అత్యంత ఎటాయి. 2019 గణాంకాల ప్రకారం 306కు పైగా ఎవరెస్ట్ పర్వతారోహకులు అధిరోహించాలనే ప్రయత్నాలలో ప్రాణాలు విడవడం, అలాంటి సాహసికుల పార్థివ దేహాలు ఆ మంచు కొండల్లోనే కలవడం జరిగింది. ఆక్సీజన్ బాటిల్ వెంట ఉ న్నప్పటికీ పర్వతారోహకులు వాంతులు, అలసట, వికారం, హిమఘాతం (ఫ్రోస్బైట్), అల్పోష్ణస్థితి లాంటి పలు అనారోగ్యాల పాలు అవుతారు. పర్వతారోహణాన్ని పూర్తి చేసి గర్వంగా దిగువకు వచ్చిన వారు పలు శారీరక, మానసిక బలహీనతలతో బాధ పడడం సాధారణంగర్వంగా దిగువకు వచ్చిన వారు పలు శారీరక, మానసిక బలహీనతలతో బాధ పడడం సాధారణంగా జరుగుతుంది. ఎవరెస్ట్ పర్వతాన్ని అత్యధికంగా 21 సార్లు అధికోహించిన రికార్డును 'అపా షెర్పా' మరియు 'పుర్బా షెర్పా'లు దక్కించుకున్నారు. ప్రతి ఏటా మే, సెప్టెంబర్ మాసాలు ఎవరెస్టు ఎక్కడానికి అనువైన సీజన్లుగా గుర్తించారు. పర్వతారోహకులకు ఎవరెస్ట్ బేస్ క్యాంప్ వరకు 19 రోజులు, అక్కడి నుండి ఎవరెస్ట్ శిఖరాగ్రానికి దాదాపు 40 రోజుల సమయం పడుతుంది. ప్రతి ఏటా దాదాపు 800 మంది ఎవరెస్ట్ పర్వతాన్ని అధిరోహిస్తున్నారు. ఎన్ని అవాంతరాలు, ప్రతికూలతలు ఎదురైన పర్వతారోహకులు ఎవరెస్ట్ లాంటి అత్యంత ఎత్తైన మంచు పర్వతాన్ని అధిరోహించాలని తపన పడడం అభినందనీయం. ప్రాణాలకు తెగించి సాహసం చేసే పర్వతారోహణ సాహస వీరులకు శుభాకాంక్షలు తెలియజేద్దాం, ఆ క్రీడ పట్ల యువతను ప్రోత్సహిద్దాం. మౌంట్ ఎవరెస్టు పర్వతాన్ని నేపాలీలు 'సగరమతా' అని అలాగే టిబెటన్లు 'చోమోలున్గమా' పర్వతమని పిలుస్తారు. 1830- 43 శ్రీ మధ్య తొలిసారి సర్వే చేసిన భారత సర్వేయర్ జనరల్ 'సర్ జార్జ్ ఎవరెస్ట్' ఈ పర్వతాన్ని గుర్తించారు. వారి స్మారకార్థం ఈ పర్వతానికి 'ఎవరెస్ట్' అని నామకరణం చేశారు.

# సీతక్కకు లైన్ క్లియర్



.వరంగల్, మే 29 పార్లమెంట్ ఎన్నికల ఫలితాల తర్వాత తెలంగాణ పీసీసీ అధ్యక్షులుగా ఎవరిని నియమిస్తారు అనేది కాంగ్రెస్ వర్గాలలో టెన్షన్ కలిగిస్తోంది. ఇప్పటికీ ఈ సీటు తనకే ఇవ్వాలని భట్టి విక్రమార్క పట్టుబడుతున్న నేపథ్యంలో మరికొందరు సీనియర్ నేతల పేర్లు కూడా వినిపిస్తున్నాయి. అయితే సీఎం రేవంత్ రెడ్డి వర్గానికి చెందిన మహేష్ కుమార్ గౌడ్ పేరు సైతం తెరమీదకు వచ్చింది. ఇప్పటికే సీఎం స్థానం ఓసీ, డిప్యూటీ సీఎం, స్పీకర్ లు ఎస్సీలకు చెందినవారు కాగాఈ సారి పీసీసీ అధ్యక్షుడిగా బీసీకి చెందిన అభ్యర్థిని ఎంచుకోవాలని పార్టీలో ఒత్తిడి పెరిగిపోతుండగా అనూహ్యంగా సీతక్క పేరు తెరపైకి వచ్చింది. ఆదివాసి మహిళకు పార్టీ పగ్గాలు ఇస్తే బాగుంటుందని సీఎం రేవంత్ రెడ్డి భావిస్తున్నారు. ఎందుకంటే బీసీ వర్గాల నుంచి మరొకరి పేరు కూడా వినిపిస్తోంది. అలాగే అద్దంకి దయాకర్, జగ్గారెడ్డి, మధు యాష్కి తదితర సీనియర్లంతా పీసీసీ పీఠం కోసం పట్టుబడుతుండగా?సీఎం రేవంత్ టీమ్ కు చెందిన ములుగు సీతక్కకి పీసీసీ ఇస్తే బాగుంటుందని అంతా అనుకుంటున్నారు. అయితే ఈ మేరకు సీతక్కకు అధిష్టానం నుంచి కూడా గ్రీన్ సిగ్నల్ వచ్చినట్లు సమాచారం. ఇక అధిష్టానం లాంఛనంగా సీతక్క పేరు ప్రకటించడమే తరువాయి.మహిళకు పీసీసీ పగ్గాలు అప్పగిస్తే పార్టీకి సానుకూలత పెరిగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. పీసీసీ పదవి కోసం పోటీ పడుతున్న ఇతర నేతలు సైతం సీతక్క అనగానే ఏకాభిప్రాయానికి వస్తారని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి. ఎందుకంటే సీతక్కపై అందరికీ సదభిప్రాయమే ఉంది. పార్టీ కోసం ఆమె కష్టపడి పనిచేస్తారనే నమ్మకం ప్రతి ఒక్కరిలోనూ ఉన్నాయి. సీతక్కకు పార్టీ పగ్గాలు అప్పగించడం ద్వారా ఎస్టీ సామాజిక వర్గం ఆదరణ పొందడమేగాకుండా, మహిళల నుంచి కూడా పార్టీకి సానుకూలత ఉంటుందని కాంగ్రెస్ పార్టీ లెక్కలు వేసుకుంటోంది. పైగా పీసీసీ చీఫ్ గా పదవి ఇవ్వడం ద్వారా తెలంగాణ కాంగ్రెస్ కు తొలి ఆదివాసి మహిళగా గుర్తింపు ను ఇచ్చినట్లవుతుందని అధిష్టానం కూడా భావిస్తున్నట్లు సమాచారం. . ఆమెకు పీసీసీ పగ్గాలు అప్పగిస్తే ఎవరి నుంచి వ్యతిరేకత రాదని కొందరి వాదన. అందుకే సీతక్క పేరును కాంగ్రెస్ పరిశీలిస్తుందని గాంధీ భవన్ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది.సీతక్క. ఈ పేరు రెండు తెలుగురాష్ట్రాలలోనూ సుపరిచితమే. ఈమె అసలు పేరు ధనసరి అనసూయ సీతక్క. కానీ సీతక్కగానే ఆమె చిరపరిచితురాలు. పొలిటికల్ సైన్స్లో ఆమె ఉస్మానియా యూనివర్సిటీలో పీహెచ్డీ చేశారు. సీతక్క తల్లిదండ్రులు సమ్మయ్య, సమ్మక్క. సీతక్కకు ఒక కుమారుడు ఉన్నారు. పేరు సూర్య. గతంలో జనశక్తి గ్రూపులో దళసభ్యరాలుగా ఉన్న ఆమె, తను ప్రేమించిన శ్రీరాములునే పెళ్ళి చేసుకున్నారు. కానీ తరువాత విడిపోయారు. ఏ మార్పు కోసం తాను అడవి బాట పట్టానో, అడవిని వీడాకా కూడా తన లైను మార్చుకోలేదని ఆమె చెప్తుంటారు.అనసూయ మావోయిస్ట్ పార్టీలో చేరినప్పుడు పదో తరగతి చదువుతున్నారు. సుమారు రెండు దశాబ్దాల పాటు మావోయిస్ట్ పార్టీలో పనిచేసిన సీతక్క తరువాత జనజీవన స్రవంతిలోకి వచ్చారు. న్యాయవాదిగా ప్రాక్టీస్ చేసేందుకు లా కూడా చదివారు.సీతక్క తెలుగుదేశం పార్టీ తరపున 2004లో ములుగు నుంచి పోటీ చేశారు. కానీ కాంగ్రెస్ అభ్యర్థి పోడెం వీరయ్య చేతిలో ఓడిపోయారు. తరువాత 2009లో వీరయ్యపైనే గెలిచి అసెంబ్లీలో అడుగుపెట్టారు. 2014 ఎన్నికల్లో టీడీపీ తరపునే పోటీ చేశారు. కానీ టీఆర్ఎస్ అభ్యర్థి చందూలాల్ చేతిలో ఓటమిపాలయ్యారు. 2018లో సీతక్క కాంగ్రెస్ పార్టీలో చేరారు. 2018, 2023 ములుగు నుంచే కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీచేసి గెలుపొందారు. సీతక్క నిరాండబరత, సామాన్యుల్లో సామాన్యురాలిగా కలిసిపోయే స్వభావమే ఆమెకు ప్రత్యేకతను తీసుకువచ్చిందంటారు రాజకీయ విశ్లేషకులు.అయితే, పార్టీ పగ్గాలను సీతక్క చేపట్టేందుకు అంగీకరిస్తుందా..

# కేబినెట్‌లోకి మైనంపల్లి



మెదక్, మే 29, తెలంగాణలో లోక్‌సభ ఎన్నికల సంగ్రామం ముగిసింది. అసెంబ్లీ ఎన్నికల ఫలితాలను లోక్‌సభ ఎన్నికల్లోనూ రిపీట్ చేయాలని, తెలంగాణలో మెజారిటీ ఎంపీ స్థానాలను 'చే'జిక్కించుకోవాలని టీపీసీసీ చీఫ్, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నీ తానై వ్యవహించారు. 15 నియోజకవర్గాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తన సొంత జిల్లా మహబూబ్‌నగర్ ఎంపీ స్థానంలో కాంగ్రెస్‌ను గెలిపించేందుకు ఏకంగా ఏడు సభలు నిర్వహించారు.ఎన్నికల సంగ్రామం ముగిసింది. జూన్ 4న ఫలితాలు వెలువడనున్నాయి. ఫలితాలతో సంబంధం లేకుండా సీఎం రేవంత్‌రెడ్డి పాలనపై దృష్టిపెట్టారు. ఇటీవలే కేబినెట్ మీటింగ్ నిర్వహించి కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఆగస్టు 15లోగా రుణమాఫీకి కసరత్తు చేస్తున్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు ఘనంగా నిర్వహించేందు కీలక నిర్ణయాలు తీసుకున్నారు.పూర్తిస్థాయి పాలనను అందించేందుకు తెలంగాణలో ఖాళీగా ఉన్న కేబినెట్ స్థానాలు భర్తీ చేయాలని సీఎం నిర్ణయించారు. మొత్తం 17 స్థానాలకు 11 స్థానాలే భర్తీ చేశారు. ఇంకా ఆరు ఖాళీగా ఉన్నాయి. ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత కేబినెట్ విస్తరణతోపాటు నామినేటెడ్ పదవులు, ఎమ్మెల్సీ స్థానాలు భర్తీ చేయాలని రేవంత్ భావిస్తున్నారు. ఎన్నికల ఫలితాలు, నేతల పనితీర, పార్టీ విధేయులకు ఇటు మంత్రిర్గంలో అటు పార్టీలో, నామినేటెడ్ పదవుల్లో ప్రాధాన్యం ఇవ్వనున్నారు.పూర్తిగా పాలనపై దృష్టి సారించేందుకు సీఎం రేవంత్ పీసీసీ పదవి నుంచి కూడా తప్పుకోవాలని నిర్ణయించారు. ఈ మేరకు అధిష్టానానికి సమాచారం ఇచ్చారు. తన వారసులుగా ఎవరిని నియమించాలో కూడా ప్రతిపాదించారు. ఎన్నికల ఫలితాల ఆధారంగా రేవంత్ ప్రతిపాదన ఆమోదం పొందే అవకాశం ఉందిఇక తెలంగాణ కేబినెట్‌లోకి యువ నేతలు తీసుకోవాలని కూడా కాంగ్రెస్ అధిష్టానం భావిస్తోంది. ఈమేరకు సీఎం రేవంత్‌కు సూచనప్రాయంగా సమాచారం అందించింది. యువతకు ప్రాధాన్యం ఇస్తున్నామని తెలియజేసేందుకు ఇప్పటికే బల్మూరి వెంకట్‌కు ఎమ్మెల్సీ పదవి ఇచ్చింది. ఇక కేబినెట్‌లోకి కూడా ఓ యువ ఎమ్మెల్యేను తీసుకోవాలని భావిస్తోంది. ఈ క్రమంలో అతి చిన్న వయస్కుడైన ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ పేరు తెరపైకి వచ్చింది.తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీలో చేరిన మైనంపల్లి హన్మంతరావు అనూహ్యంగా తనతోపాటు, తన కొడుకు రోహిత్‌కు టికెట్ తెచ్చుకున్నారు. ఎన్నికల్లో హన్మంతరావు ఓడిపోగా, రోహిత్ విజయం సాధించారు. ఇప్పుడు కేబినెట్‌లోకి యువ నేతను తీసుకోవాలని అధిష్టానం భావించిన నేపథ్యంలో తన కొడుకుకు మంత్రి పదవి దక్కేలా ఢిల్లీలో చక్రం తిప్పారు. అన్నీ అనుకున్నట్లు జరిగితే రోహిత్ మంత్రి కావడం ఖాయం. అదే జరిగితే రోహిత్ రొట్టెముక్క తేనెలో పడినట్లే

# కేసీఆర్ ముద్ర చేరిపేసేందుకు... 3 నిర్ణయాలు

హైదరాబాద్, మే , తెలంగాణ రాష్ట్రం ఏర్పడి దశాబ్దం గడిచింది. తెలంగాణ ఉద్యమ కాలం నుంచి పదేళ్లు అధికారంలో ఉండి గద్దె దిగే వరకు కేసీఆర్ తనదైన ముద్ర వేశారు. తెలంగాణ పితగా సొంత పార్టీ నేతలు కీర్తిస్తూ.. ఆ అభిప్రాయాన్ని ప్రజల్లోకి జొప్పించే ప్రయత్నం చేశారు. దీంతో కేసీఆర్‌కు తెలంగాణలో ప్రత్యేక ఇమేజ్ ఉంది. గతేడాది జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓడిపోయింది. రేవంత్‌రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడింది. ఇప్పుడు సీఎం రేవంత్‌రెడ్డి తెలంగాణలో కేసీఆర్ ముద్ర చెరిపేసే ప్రయత్నాలు చేపట్టారు.ప్రభుత్వాలు మారితే విధానాలు మారడం తెలుగు రాష్ట్రాల్లోనే జరుగుతోంది. ఏపీలో చంద్రబాబు నాయుకుడు అమరావతి రాజధానిగా చరిత్రలో నిలిచిపోవాలనుకున్నారు. కానీ, 2019లో అధికారంలోకి వచ్చిన జగన్.. చంద్రబాబు ముద్ర చెరిపేలా మూడు రాజధానుల అంశం తెరపైకి తెచ్చారు. చంద్రబాబు విధానాలను మార్చారు. విశాఖను ప్రధాన రాజధానిగా మార్చాలని ప్రయత్నిస్తూ తద్వారా తన ముద్ర వేసుకోవాలని చూస్తున్నారు. ఈక్రమంలో జగన్ తీరును విమర్శించిన టీడీపీ తెలంగాణలో మాత్రం కాంగ్రెస్‌కు మద్దతు చెబుతోంది.ఏపీలో చంద్రబాబు, జగన్ తరహాలోనే తెలంగాణలో రేవంత్‌రెడ్డి కూడా మాజీ సీఎం ముద్రను చెరిపేసేలా ప్రయత్నిస్తున్నారు. ఈ క్రమంలో తెలంగాణ రాష్ట్రగీతాన్ని ఓ కొలిక్కి తెచ్చారు. తెలంగాణ తల్లికి తుదిరూపు ఇచ్చారు. ఇప్పుడు తెలంగాణ అధికారిక చిహ్నం విషయంలోనూ కసరత్తు చేస్తున్నారు. తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని చాటేలా చిత్రకారుడు రుద్ర రాజేశ్‌తో



చర్చలు జరిపారు. కీలక సూచనలు చేశారు. ఇదే సమయంలో తెలంగాణ జాతిపితగా జయశంకర్‌ను తెరపైకి తెచ్చారు. మొత్తంగా కేసీఆర్ ముద్ర లేకుండా చేస్తున్నారు. తద్వారా తెలంగాణలో అధికారం మారితే విధానాలు మారతాయన్న సంకేతం ఇస్తున్నారు. రెండు రాష్ట్రాలో ఇలాగే వ్యవహరిస్తుండడం చర్చనీయాంశం అవుతోంది.ఇదిలా ఉంటే.. తెలంగాణలో కేసీఆర్ స్థానం ఆక్రమించేందుకు రేవంత్‌రెడ్డి ప్రయత్నిస్తున్నారన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. అయితే ఇది అంత ఈజీ కాదంటున్నారు. విధానపరమైన మార్పులు చేసినంత మాత్రాన ఒకరి గుర్తింపును చెరిపేయాలని భావించడం సరికాదంటున్నారు. గతంలో ఇలాంటి పరిస్థితులు తమిళనాట ఉండేవని, ఇప్పుడు తెలుగు రాష్ట్రాలకు ఆ సంస్కృతి మారడం మంచిది కాదని పేర్కొంటున్నారు. కేసీఆర్ ముద్ర చెరిపేయాలని రేవంత్ ప్రయత్నిస్తున్నా.. కేసీఆర్ స్థాయిలో గుర్తింపు రావడం కష్టమని పేర్కొంటున్నారు.

# అభిషేక్ యాదవ్ జ్ఞాపకార్థం అనాధాశ్రమంలో అన్నదానం



శామీర్ పేట, (గరుడ వార్త) : అనాధాశ్రమంలో అభిషేక్ యాదవ్ జ్ఞాపకార్థం బుధవారం అన్నదానం నిర్వహించారు. పూర్వ ఉమ్మడి శామీర్ పేట మాజీ ఎంపీపీ చంద్రశేఖర్ యాదవ్ సోదరుడు సుభాష్ యాదవ్ కుమారుడు అభిషేక్ యాదవ్ గతేడాది రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. అభిషేక్ జన్మదిన సందర్భంగా ఆయన జ్ఞాపకార్థం మూడు చింతలపల్లి మండలం జగ్గం గూడా గ్రామ పరిధిలోని అనాధాశ్రమంలో అన్నదానం నిర్వహించారు. మాజీ ఎంపీపీ చంద్రశేఖర్ యాదవ్ తో పాటు సోదరుడు రాజు యాదవ్ వారి కుటుంబ సభ్యులు అనాధాశ్రమంలో అన్నదానం చేపట్టారు.

# నేడు అలియాబాద్ సబ్ స్టేషన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో విద్యుత్ అంతరాయం



శామీర్ పేట, (గరుడ వార్త) : నేడు పలు ప్రాంతాల్లో విద్యుత్ అంతరాయం ఉండబోతోందని అలియాబాద్ ఏఈ శ్రీనివాస్ గౌడ్ ఓ ప్రకటనలో బుధవారం పేర్కొన్నారు. మూడు చింతలపల్లి మండలం సంపన్ బోల్ సబ్ స్టేషన్ లో మరమ్మత్తుల కారణంగా గురువారం ఉ దయం 10 గంటల నుంచి సాయంత్రం 5 వరకు నిక్మార్ కాలేజ్, ఆల్ఫా మేడ్, హెరిటేజ్, కీర్తి పౌల్ట్రీ, సింజెంటా లతోపాటు పలు డొమెస్టిక్, అగ్రికల్చర్ సర్వీస్ ల పరిధిలో విద్యుత్ అంతరాయం ఉంటుందని చెప్పారు. ఈ విషయం విద్యుత్ వినియోదారులు గమనించి విద్యుత్ సిబ్బందికి సహకరించాలని ఏఈ శ్రీనివాస్ గౌడ్ కోరారు.

# బీర్లపై రాజకీయం




హైదరాబాద్: మంత్రి జూపల్లి కృష్ణారావుపై బీఆర్ఎస్ నేత మన్నె క్రిశాంక్ విమర్శలు ఎక్కుపెట్టారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా తెలంగాణలో కాంగ్రెస్ తీసుకురాబోతున్న కొత్త మద్యం పాలసీ (పై విమర్శలు ఎక్కుపెట్టారు. ఆయన మాట్లాడుతూ.. 'తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్న ఒక పత్రికపై వంద కోట్ల పరువు నష్టం దావా వేస్తామని జూపల్లి అన్నారు. రాష్ట్రంలో కొత్త బ్రాండ్‌ల మద్యంకు అవకాశం ఇవ్వలేదని మంత్రి జూపల్లి చెప్పారు. కానీ సోం డిస్టిలరీస్ కంపెనీ తెలంగాణలో కొత్త బీర్లు తీసుకువస్తోంది. దీనిని బట్టి మంత్రి జూపల్లి చెప్పినవన్నీ అబద్దాలని తేలిపోయింది' అని విమర్శించారు.సోమ్ డిస్టిలరీస్‌లో కాంగ్రెస్ జాతీయ నేత దిగ్విజయ్ సింగ్ అవినీతికి పాల్పడ్డారని కేసు నడిచింది. 2013-14లో మరో రూ.25 లక్షలు, 2019లో సోమ్ డిస్టిలరీస్ కాంగ్రెస్ పార్టీకి రూ.1.31 కోట్లు విరాళాలు ఇచ్చింది. సోమ్ డిస్టిలరీస్ కార్యక్రమానికి దిగ్విజయ్ సింగ్ వెళ్లి డబ్బు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ హయాంలో తెలంగాణలో అక్రమ మద్యానికి అడ్డుకట్ట వేశారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే అక్రమ మద్యానికి తలుపులు తెరిచారు. మధ్యప్రదేశ్‌లో సోమ్ డిస్టిలరీస్ సంస్థను సీజ్ చేశారు. పలుసార్లు ఆ డిస్టిలరీస్‌పై అధికారులు దాడులు జరిగాయి. కానీ సాక్షాత్తు ఆబ్కారీ మంత్రి జూపల్లి కృష్ణారావు అబద్ధాలు చెప్తున్నారు' అని మన్నె మండిపడ్డారు'సోమ్ డిస్టిలరీస్ తెలంగాణకు వస్తున్న విషయం జూపల్లికి తెలుసా? తెలియదా? తెలంగాణలో బీర్లు అమ్మడానికి సోమ్ కంపెనీకి సీఎం రేవంత్ రెడ్డి ఏ ప్రాతిపదికన అనుమతులు ఇచ్చారు? గతంలో సోమ్ డిస్టిలరీస్స కంపెనీ కారణంగా మధ్యప్రదేశ్‌లో 65 మంది చనిపోయారు. తాజాగా తెలంగాణ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కంకణం కట్టుకుంది. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఇలాంటి చర్యలను ఉపసంహరించుకోవాలి. లేకపోతే తెలంగాణ ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదు.' అని మన్నె క్రిషాంక్ ధ్వజమెత్తారు.తెలంగాణలోకి కొత్త బీర్లు అందుబాటులోకి రాబోతున్నట్లు సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతోంది. ఈ మేరకు కొత్త బ్రాండ్ బీర్లు ఇవేనంటూ ఫొటో నెట్టింట తెగ హల్ చల్ చేస్తోంది. తెలంగాణలో తమ బ్రాండ్ బీర్ సరఫరా చేసుకునేందుకు సోమ్ డిస్టిలరీస్ అనుమతి పొందినట్లు ప్రచారం సాగుతోంది. పవర్ 1000, హంటర్, బ్లాక్ ఫోర్ట్, వుడ్ పీకర్ వంటి పేర్లతో కొత్త బీర్లు షాపుల్లోకి అందుబాటులోకి రానున్నట్లు ఓ ఫొటో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ప్రస్తుతం వైన్ షాపుల్లో కింగ్ ఫిషర్, ఆర్సీ, 5000 వంటి బీర్లు అందుబాటులో ఉన్నాయి. తెలంగాణలో కొత్త బీర్లు అంటూ జరుగుతున్న ప్రచారంపై ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు స్పందించారు. కొత్త మద్యం బ్రాండ్లను ప్రవేశపెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నిస్తుందన్న ప్రచారాన్ని ఆయన ఖండించారు. రాష్ట్రంలో కొత్త బ్రాండ్ల కోసం ఎవరూ దరఖాస్తు చేసుకోలేదని, వాటిని తాను పరిశీలించలేదని తేల్చి చెప్పారు.

## రవాణా కార్యాలయంలో ఏసీబీ తనిఖీలు




**నల్లగొండ జిల్లా** రవాణా శాఖ కార్యాలయంలో అవినీతి నిరోధక శాఖ అధికారులు దాడులు చేశారు. మంగళవారం ఉదయం నుంచి కార్యాలయం మెయిన్ గేట్ కు తాళం వేసి.. కార్యాలయంలోపట పూర్తి దసరాలను పరిశీలిస్తున్నారు. ఇన్చార్జి ఆర్టీవో సహా మిగతా అధికారులు సిబ్బందిని బయటకి వెళ్లకుండా కార్యాలయంలోనే ఉంచారు. దీంతో ఏం జరుగుతుందో అర్థం కాక కొత్త వాహనాల రిజిస్ట్రేషన్ కోసం వచ్చిన వాహనదారులంతా గుసగుసలు చర్చిస్తున్నారు..

## రవాణశాఖలో జూన్ 1 నుంచి కొత్త రూల్స్మైనర్లు పట్టుబడితే 25,000 జరిమానా



**నంద్యాల** జూన్ 1 నుంచి కొత్త ట్రాఫిక్ నిబంధనలు అమల్లోకి రానుండగా, భారీగా జరిమానాలు విధించనున్నారు. అతివేగంతో వాహనం నడుపుతూ పట్టుబడితే రూ. 1000 నుంచి రూ.2000వరకు జరిమానా కట్టాల్సి ఉంటుంది. లైసెన్స్ లేకుండా వాహనం నడిపితే రూ.500 జరిమానా వేస్తారు. మైనర్ వాహనం నడిపితే రూ.25వేలు ఫైన్ వేస్తారు. దాంతో పాటు మైనర్కి 25 ఏళ్ల వయసు వచ్చే వరకు డ్రైవింగ్ లైసెన్స్ పొందకుండా ఆంక్షలు విధిస్తారు.

## ఎన్టీఆర్ కు మంత్రి తుమ్మల నివాళులు



**ఖమ్మం జిల్లా** సత్తుపల్లి స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్.టి.రామారావు గారి జయంతి సందర్భంగా రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో తుమ్మల తో పాటు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాఘమై కాంగ్రెస్ కార్యకర్తలు టిడిపి అభిమానులు పాల్గొన్నారు. తుమ్మల మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా ప్రపంచ వ్యాప్తంగా జయంతి వేడుకలు జరుపుకుంటున్నారు. ఏ నాయకులకు దక్కని ఘనత ఎన్ టి ఆర్ కే దక్కింది. నీతి వంతమైన రాజకీయలు నడిపిన ఏకైక వ్యక్తి ఎన్ టి ఆర్. ఓట్ల కోసం ఆయన పథకాలను చూపిస్తూ ఇతర పార్టీ లు వారు అధికారం కోసం అవసరల కోసం ఎన్ టి ఆర్ భజన చేస్తున్నారు. సంక్షేమం అంటే ఎన్ టి ఆర్ ని ఆవే ఇప్పటికి కోనసాగుతున్నాయి. నీతి నిబద్ధత ఉంటే యే నాయకుడిని అయిన ప్రజలు బ్రహ్మరథం పడతారు. ఎన్నికల కోడ్ అయిన తరువాత గ్రీన్ ఫీల్డ్ ఎగ్జిట్ విషయం పూర్తి చేస్తాను. సీతరామ ప్రాజెక్టు పూర్తి చేసి వేంసూరు మండలానికి గోదావరి జలాలు అందిస్తాం. ఎన్ టి ఆర్ ఆస్సీసులతో ముందుకు వెళ్తా. నాయకుల కార్యకర్తల గౌరవం తగ్గించే పని చేస్తే పదవులు దూరం అవుతాయని అన్నారు.

## కవితను తప్పించేందుకు కేసీఆర్ పక్కప్లాన్



**హైదరాబాద్** కవితను తప్పించేందుకు కేసీఆర్ ప్లాన్ ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో మాజీ డీసీపీ రాధాకిషన్ రావు వాంగ్మూలంలో కీలక విషయాలు వెల్లడించారు. ఎమ్మెల్యేల కొనుగోలు వ్యవహారంలో బీజేపీ నేత బీఎల్ సంతోష్ ను అరెస్టు చేసి కవితను ఢిల్లీ లిక్కర్ స్కామ్ నుంచి తప్పించాలనేది కేసీఆర్ ప్లాన్ అని వివరించారు. అయితే ఈ కేసును సిట్ నుంచి బదిలీ చేసి సీబీఐకి అప్పగించాలని కోర్టు చెప్పడంతో కేసీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారని రాధాకిషన్ తన వాంగ్మూలంలో పేర్కొన్నారు..

# ప్రధానిగా పరమాత్మ ప్రతినిధి...!

ప్రజాస్వామ్య దేశాలలో పార్లమెంటు సభ్యులు, ప్రధానులు, అధ్యక్షులు ప్రజా ప్రతినిధులు. కానీ మన ప్రధాన సేవకుడు మోడీ మాత్రం పరమాత్మ ప్రతినిధినని చెప్పుకుంటున్నారు. ఒక వార్తా సంస్థతో, "నేను జీవ సంబంధితుడ్ని కాదు. దైవదత్త శక్తివంతుడ్ని. దేవుడు నన్ను ప్రత్యేక పనికి పంపాడు. 2047కు వికసిత భారత్ సాధించే వరకు ఆయన నన్ను పిలవడు. అప్పటి దాకా నేనే ప్రధానిని." అన్నారు. తనకే పుట్టలేదంటే అమ్మ హీరాబెన్ ఆత్మ ఎంత బాధపడిందో! 2047 నాటి వరకు భారత్ వికసించకపోతే మోడీయే ప్రధానిగా కొనసాగుతారా?


జీవిత, పాలన కాలాలను వేలవేల ఏళ్ళుగా పురాణాల్లో కవులు అతిశయించారు. పురాణ రచనా కాలంలో మనిషి ఆయుష్షు తక్కువ. 1947లో మనకు స్వాతంత్ర్యం వచ్చినపుడు భారతీయుని సగటు జీవితకాలం 32 ఏళ్ళు. ఇప్పుడు 70. ఐక్యరాజ్యసమితి లెక్కల్లో ప్రపంచ మనిషి సగటు ఆయుష్షు 73 ఏళ్ళు. అభివృద్ధి చెందిన విజ్ఞాన, వైద్య శాస్త్రాలు, ఆధునిక యాంత్రిక పరిశోధక, పరీక్ష, చికిత్స సాధనాలు, పద్ధతులు మనిషి ఆయుష్షును పెంచాయి. వందేళ్ళ వరకు దేశాన్ని ఏలుతాననడం మోడీ ఎన్నికల ప్రచార అతిశయోక్తి. దేవుడు పంపాడన్న పిచ్చి మాటకు ఆధ్యాత్మికులు కూడా ఆశ్చర్యపోతున్నారు. పురుషాహంకార, ఆధిపత్య వర్ణ, పురాణకర్తల ప్రవచనాల ప్రకారం%ా%పౌరాణిక కల్పనలను, దేవుడిని, దేవదూతలను ప్రశ్నించరాదు, సమస్యలను పరిష్కరించమని అడగరాదు. ఆ నాటి ఆచారాలైన కుంతీ సంతానం, ద్రౌపది దాంపత్యాలను ప్రశ్నించకుండా వరాలని సర్దుకున్నాం. నేటి మోడీ దేవదూత సూత్రాన్ని నమ్మి ఆయన్ను ఏమీ అడగరాదు. రైతులతో సహా ప్రజలకు మోడీ బాధ్యుడు కాడు. దేవునికే జవాబుదారు. ఏమి, ఎలా, ఎవరికి ఇవ్వాలో, ఇవ్వరాదో దేవుడే మోడీకి చెప్తాడు. సూచనలు, మార్గదర్శకాలు ఇస్తాడు. మోడీ పార్లమెంటులో రాజదండంతో అలాగే చేస్తారు. దేవునికే సమాధానం చెప్తారు. ప్రజలకు చెప్పరు. ఆయన వారి ప్రతినిధే కాదు. మోడీని వైదిక దేవుడు పంపాడు. ముస్లింలు, క్రైస్తవులు, అవిశ్వాసులు ఆయన్ను ఏమీ అడగరాదు. దేవదూతపై వామపక్షీయులు గొడవ చేస్తారని మోడీ అన్నారు. ఈ విషయాన్ని వారు పట్టించుకోలేదు. దీంతో ప్రజా సమస్యలు పక్కదారి పట్టడం వారికి ఇష్టం లేదు. నెహ్రూ తనను ప్రథమ సేవకునిగా ప్రకటించారు. కొంత మేరకు ఆయన అలా ప్రవర్తించారు. అనుకరణల, అసత్యాల చక్రవర్తి మోడీ నేను ప్రధాన సేవకుడినన్నారు. దేవదూత ప్రజల ప్రధాన సేవకుడైతే దేవునికే అవమానం. మోడీ తన దైవత్వ సూత్రీకరణను చాలా సార్లు చేశారు. లేని రైల్వేస్టేషన్లో చారు అమ్మానన్నారు. బాల్యంలో మొసలితో పోరాడానన్నారు. 2013 కేదార్నాథ్ వరదల్లో భక్తులను దివ్యశక్తితో రక్షించి రాత్రికి రాత్రి తిరిగొచ్చారట. కనీసం మాతృభూమి గుజరాత్ నేటి ఘోర ప్రమాదాలను దేవదూత ఎందుకు ఆపరు? బిజెపికి ఓటేసిన వారికి తన సుకర్మల పుణ్యం (మానభంగ, నరమేధాలు పుణ్యాలా?) దక్కుతుందని ఇటీవల ప్రచారాలలో అన్నారు. దైవత్వానికి ఓటేయడానికి వైదికవాదులు మొగ్గు చూపుతారని మోడీ నమ్మకం. మనుషులు, ఒంటరిగా సాధ్యం కాకపోతే, గుంపు కట్టి సమస్యలను పూర్తిగా పరిష్కరించుకుంటారు. పురాణాల్లో దేవుడు కొన్నిసార్లు ప్రత్యక్షంగా, కొన్నిసార్లు అవతారిగా లోక సమస్యల పరిష్కారానికి దిగాడు. ఆయన తొలిసారే సమస్యను శాశ్వతంగా తొలగించాలి. అలా కాలేదు. దేవుడు పదిసార్లు అవతారం ఎత్తాల్సి వచ్చింది. అది సాధనాలు లేని కాలం అనుకుందాం. సకల సౌకర్యాలు, అధికార, ఆర్థిక, అంగ, ఉపాంగ దైవబలాలున్న మోడీ అన్ని సమస్యలను 'హాం ఫట్' అని ఎందుకు రూపుమాపలేదు? 2047 లోగా భారత్ను స్వర్గతుల్యం చేయమని దేవుడు ఆయన్ను 2024లోనే తన దూతగా పంపాడా? ఇంతకు ముందు అనేక సందర్భాల్లో పలు వేషాల్లో దేశమంతా తిరిగి మౌన ముద్రలో, విశేష ధార్మిక కార్యాలతో భగవదేచ్ఛను నెరవేర్చారు. రామాలయం కట్టారు. ప్రధాన పూజారి పాత్ర పోషించారు. నేటి మోడీయం దైవ దౌత్యమా? స్వీయ రక్షణకెత్తిన పదకొండవ అవతారమా!? ప్రజలకు రూ.15 లక్షల నల్లధనాన్ని పంచకపోవడం, పెద్ద నోట్ల ప్రవేశం, కేంద్ర ఆదాయాన్ని పెంచుకునే సెస్సులు, సర్చార్జీలు, రాష్ట్రాల ఆదాయాలకు గండి కొట్టే వస్తుసేవల పన్ను, రాష్ట్రాలపై కేంద్ర ఖర్చులను రుద్దడం, ఉపాధి లేమి, ఆకలి, పేదరికం, ద్రవ్యోల్బణం, అధిక ధరలు, సంపన్నుల అభివృద్ధి, సామాన్యుల ఇబ్బందులు, నల్ల చట్టాలు, ప్రజాస్వామ్య రాజ్యాంగాల ఉల్లంఘనలు, దేశ మతపర చీలిక దైవాజ్ఞలేనా? "చేయవలసినవి చేయకపోయినా, చేయగూడనివి చేసినా దేవదూతను, తమ



ప్రతినిధి కాని పవిత్ర ప్రవక్తను, దేవ కుమారుడిని ప్రజలు ప్రశ్నించరాదు. కోపగించరాదు. దైవాజ్ఞగా భావించి, భరించి, సహించి, ఓటేసి పరమాత్మ ప్రాతినిధ్యాన్ని కొనసాగించాలి. నేను పరమాత్మకే జవాబుదారుడిని. ప్రజలకు కాదు. ప్రశ్న గిశ్న పరమాత్మ విధి." అని ఈ 'నవ' భారత నిర్మాత, మతోన్మాద నాజీ ఫాసిజాల సృష్టికర్త, అవతారి అభిప్రాయం. రాజయోగులను అణగదొక్కే ఉపాయం. మోడీ భగవదీకరణతో మోడీ భక్తులు దాసులవుతారు. పరమాత్మ ప్రతినిధిని ఓడిస్తే దేవునికి అపచారం చేసినట్లేనని ప్రచారం చేస్తారు. ప్రత్యామ్నాయం అవుదామనుకున్న గడ్కరీ గిరికీలు కొట్టాల్సిందే. రెండో హిట్లర్ అమిత్ షా ఆమోదించాల్సిందే. మూడో హిట్లర్ యోగి నోరు మూసుకోవాల్సిందే. ఇలాంటి అపఖ్యాతి ఉదంతం చరిత్రలో హిట్లర్ కాలంలో కనిపిస్తుంది. హిట్లర్ పార్టీ విధేయులతో, మిత్ర మాధ్యమాలతో, ప్రచురణకర్తలతో తన బాల్య అసత్య "దివ్యత్వ" ధైర్య సాహస కథనాలను స్తుతిగీతాలుగా మోస ప్రచారం చేయించుకున్నాడు. జర్మనీ రక్షకుడని పొగిడించుకున్నాడు. విక్టర్ వాన్ కోర్బర్ పేరుతో తానే రాసుకున్న జీవిత చరిత్రలో తాను క్రీస్తునని రాసుకున్నాడు. హిట్లర్ ప్రజాస్వామ్యాన్ని నియంతృత్వంగా మార్చి జర్మనీని నాశనం చేశాడు. నేడు భారత్ వంతు.

# హత్యలు లేవు.. ఆత్మహత్యలు లేవు

**2019 చైత్ర మాసం. గుమ్మడవెల్లి, సూర్యాపేట జిల్లా, ఏగిలువారంగ... ఊరాకిలి నడుమ నిల్పిన బొడ్రాయికి ఆడోళ్లంతా జల బిందెలు గుమ్మరిస్తున్నరు. పక్కన హెూమ గుండం ఎగసెగసి మండుతున్నది. బ్రాహ్మణులు ఆవు నెయ్యితో అగ్నిహెూత్రం చేస్తున్నరు. హక్కుదారి పూజారులైన బైండ్లవాళ్లున్నరు కానీ, హంగామా అంతా అయ్యగార్లదే.**



**2019 చైత్ర మాసం. గుమ్మడవెల్లి, సూర్యాపేట జిల్లా, ఏగిలువారంగ... ఊరాకిలి నడుమ నిల్పిన బొడ్రాయికి ఆడోళ్లంతా జల బిందెలు గుమ్మరిస్తున్నరు. పక్కన హెూమ గుండం ఎగసెగసి మండుతున్నది. బ్రాహ్మణులు ఆవు నెయ్యితో అగ్నిహెూత్రం చేస్తున్నరు. హక్కుదారి పూజారులైన బైండ్లవాళ్లున్నరు కానీ, హంగామా అంతా అయ్యగార్లదే. డప్పుల దరువు.. కాళ్ల గజ్జెల నుడుగులతో ఊరు ఊరంతా జోరుమీదుంది. ఆలోచిస్తూ నడుస్తున్న..!**

ఊరంచు చెలకల మీద చేతికొచ్చిన పజ్జొన్న కంకులు పైరగాలికి తెరలు తెరలుగా కదులాడుతున్నయి. చెలక మధ్య గుంపు చింతల కింద ఓ బక్క మనిషున్నడు. భుజం మీద ముతక గొంగడి.. గొల్లదుడ్డి కర్రను ఓ పక్క నేలకు పొడిచి, ఇంకో పక్క గదుమకు ఆనించి నిలబడ్డడు. గొర్లమందే లోకమున్న మనిషి. మంద పోకడను గమనిస్తున్నడు. పేరు అడిగితే..! వీరమల్లు అని చెప్పిండు. ఊరు ముచ్చటెల్లింది. ఊరు పొందిచ్చినోడు మొదలార. కడ్పులెంత ఇసం పెట్టుకొని బొడ్రాయి పాతిండో, నరుక్క సచ్చుడేగాని.. సేతికి అందొచ్చినోడు లేకపాయే. అనుభవం చెప్పిండు. ఇగురంగ జెప్పె అని మాట కలిపితే..! ఓ బుచికారి నవ్వు నవ్వి నడుము తడుముకున్నడు. తోలు సంచిల నుంచి మోదుగాకు తీసి సుట్ట జేసిండు. జకమొక కొట్టి సుట్ట ముట్టించిండు. ఓ దమ్ము గట్టిగ గుంజి పొగ వదిలి తుపుక్కున ఊంచిండు. ఇక మొదలు పెట్టిండు. కేసీఆరొచ్చినంక నీళ్లు మల్లినయ్. సెర్వులు నిండినయ్. ఎద్దెగుసం పాణం బట్టింది గాని. అప్పటి ఊరు.. ఇప్పుడు మీరు చూసినట్టు ఉన్న ఊరుగాదు. పొద్దస్తమానం నరుక్కునుడు, సంపేసుకునుడే ఉండే. తెల్లారితే ఎవనింట్లె పీన్గెల్తదో. పొద్దూకితే ఎవని పెండ్లం ముండబోత్తదో అని లటన బతుకు బతికేటోళ్లం. ఓ గెట్టు కాడొచ్చిన పంచాతీ గాదు, ఓ జుట్టు కాడి పంచాతీ గాదు. తెలుగుదేశపోన్ని కాంగ్రెసోడు సంప, వీడు వాన్ని సంపుడు గియే కొట్లాటలు.

బాయికాడికి పోదామన్నా.. ఇంట్లె పందామన్న భయమే. మూతి మీద మీసం పోసలు మొలిచిన పోరగాడు కనబడితే..! అటు ఆ సంఘపోడో%ా%! ఇటు ఈ సంఘపోడో గుంజుకపోయిరి. మూతి మీద ఇంత పోసి.. కమ్మగ కూర పెడితే, మూడు నాలుగొద్దులకే పోరగాండ్లు తాగుడుకు మరిగిరి. మరువారం నుంచి ఎవడు పిలవకుండనే పోరలు జీతులిడ్వబట్టే. కూరపెట్టి, సారా పోసినోడే ఓ కత్తి సేతికిత్తే నరికొత్తుండే. ఇర్వై ముప్పై పీన్గెలు లేసుంటయ్. వాడకు, కాడుకు తొవ్వబడ్డది. ఊళ్లెకు పిల్లనియ్యాలంటే దడుసుకుందురు. బతకాలంటే ఇంత ఆదెర్వుండాలే. అంతో, ఇంతో భూమి సెల్కలున్నయ్ గాని ఏం ఫాయిదా. బరెంక బొక్కలేత్తానికి.. బోల గద్దలు ఆలటానికే బనికొచ్చేయి. ఊరు సుట్టు నాలుగు సెరువులున్నయి గాని నీళ్లెక్కడియి? పంటలు ఎక్కడియి? పోరగాడు బతకాలంటే ఇంకోన్ని సంపి ఈడు బతకాల్సి వచ్చింది.

కేసీఆర్ ఎక్కినంక సెరువులకు నీళ్లు మళ్లినయి. బోర్లేస్తే ఎలగటి పంటలకు ఇన్ని నీళ్లు దొరుకుతన్నయి. వానల మీద పునాస పండుతన్నది. ఊరుకు 600 గడపలున్నయి. అంచుకు పెద్ద సెరువు, అటుకెయ్యి మాలకుంట, ఇటుకెయ్యి నూనెకుంటలున్నయి. పెద్ద సెరువు కింద 250 ఎకరాల ఆయకట్టుంది. వంద మంది ఆయకట్టుదారులున్నరు. మిషన్ కాకతీయ పథకం కింద సెరువును బాగు జేయించిండ్రు. దానికి గోదారి కాల్వ (ఎస్సారెస్పీ) కలిపిండ్రు. పెద్ద సెరువు అలుగుల్ల నుంచి కుంటలకు నీళ్లిచ్చిండ్రు. బావులకు నీళ్లు మళ్లినయి. జరంత ఎల్లుబాటు ఉన్నోడు అప్పోసప్పో చేసి బోర్లు ఏసుకున్నరు. ఆలుమగలు కష్టం జేసుకొని పంట తీస్తుండ్రు. రైతుబంధు అక్కరకొత్తన్నది. జాగ లేనోనికి కూలి దొరుకుతంది. ఎగుసం మీద నాలుగు రూపాయలు సేతుల కన్పడుతున్నయి. ఇంత ఉపాధి పని కూడా ఆసరా అయితంది. ముసలోళ్ల పింఛిని దానికో దీనికో అక్కరకొస్తున్నయి. జనం మంచిగనే బత్కుతున్నరు. వీరమల్లు చెప్తున్న కొద్ది ఆయన గుండెల్లో భారం దిగుతున్నట్టు తేలిక పడుతున్నడు.

నిజమే..! తుంగతుర్తి మండలం గుమ్మడవెల్లి ఊరు రాయలసీమను మించిన ఫ్యాక్షన్ పల్లె. 20కి పైగా హత్యలు జరిగినయి. అన్నీ రాజకీయ హత్యలే. ఆ ఊరి ప్రభావం చుట్టూత పల్లెల మీద పడ్డది. కుక్కడం, కొత్తగూడెం, సంగెం, అన్నారం, మద్దిరాల గ్రామాల్లో రాజకీయ హింస రేగింది. ప్రతి పల్లెలో నెత్తుటి ఏరులు పారినయి. స్వరాష్ట్రం ఫలించి, మిషన్ కాకతీయ రూపం పోసుకునే వరకు రాజకీయ కార్పణ్యాలతో తుంగతుర్తి పల్లెలు తల్లడిల్లేయి.

మైనర్ ఇరిగేషనే, మేజర్ ఇరిగేషన్ అని గట్టిగ నమ్మినోడు కేసీఆర్. కొలువు కూటాల మీదికొచ్చినంక చెరువుల పునరుద్ధరణకే తొలి ప్రాధాన్యం ఇచ్చిండు. మిషన్ కాకతీయ అని పేరు పెట్టి.. హరీశ్రావుకు బాధ్యత ఇచ్చిండు. రాష్ట్రంలో మొత్తం 46,531 చెరువులున్నట్టు గుర్తించారు. వాటిలో 12,000 గొలుసుకట్టు చెరువులు, 38,411 చెరువులు, మిగతావి చిన్న కుంటలని, వీటి కింద 24.50 లక్షల ఎకరాల ఆయకట్టు ఉందని నిర్ధారించారు. నాలుగు దశల్లో రూ.9,155 కోట్లతో 27,627 చెరువులను పునరుద్ధరించారు. వీటికి కాళేశ్వరం, ఎస్సారెస్పీ, ఎల్లంపల్లి, నిజాంసాగర్, సింగూరు, ఎగువ మానేరు, దిగువ మానేరు, కడెం, వరదకాలువ ప్రాజెక్టులను అనుసంధానం చేస్తే.. ఖమ్మం జిల్లాలోనూ సీతారామ, భక్తరామదాసు ఎత్తిపోతల, మహబూబ్నగర్ జిల్లాలో కల్వకుర్తి, నెట్టెంపాడు, కోయిల్సాగర్, భీమా, ఎలిమినేటి మాధవరెడ్డి పెండింగ్ ప్రాజెక్టుల కాల్వలను వాటి పరిధుల్లోని చెరువులకు కలిపితే.. చెరువు చుట్టూ జల పెరిగింది. జల ఇచ్చిన బలంతో 15.05 లక్షల ఎకరాల్లో పచ్చదనం విచ్చుకున్నది. వానపాములు కదలినయి.. చేపపిల్లలు ఈదినయి. పక్షుల జంటలు ఎగిరినయి. తాబేళ్లు భయం వీడి బండరాళ్ల సొరికల్లోంచి బయటకొచ్చి నీళ్లలో గంతులేసినయి. ముదిరాజులు వల విసిరి బుట్టలు నింపుకుంటున్నరు.. గట్టు మీది నుంచి పుల్లలు తెచ్చి పిట్ట తల్లి గూడు కట్టింది. గుడ్లు పొదిగింది.. కళ్లు తెరిచిన పిట్ట పిల్లలు చెరువు వైపే చూసి పసి రెక్కల్ని తపతపలాడించాయి. జీవావరణ పునఃసృష్టి జరిగింది. మత్తడి దునికి బీడు భూముల్లకు పారి, రాజకీయ హింసతో చిందిన నెత్తురును కడిగింది. ఒక్క తుంగతుర్తి పల్లెల్లో రాజకీయ హత్యలే కాదు.. యావత్ తెలంగాణలో రైతు ఆత్మహత్యలు ఆగినయి. కక్షలు కార్పణ్యాలు చెరువుల్ల నిమజ్జనం చేసి రైతన్నలు హలాలు పట్టి పొలాలు దున్నిండ్రు. బురద మడిల అమ్మలక్కలు పారాడి పారాడి నాట్లు వేసిండ్రు.. కలుపులు తీసిండ్రు.. కోతలు కోసిండ్రు. కుప్ప నూర్చితే..! భూమికే బరువయ్యేంత పంట పండింది. ఇది ఎంత వరకు అంటే..! 2022–23 నాటికి ఖరీఫ్, రబీ సీజన్ కలిపి ఏకంగా 1.22 కోట్ల ఎకరాలు సాగుకు అచ్చుగట్టి, 3 కోట్ల టన్నుల ధాన్యమిచ్చే ఆకుపచ్చ తెలంగాణకు హామీ ఇచ్చి కేసీఆర్ దిగిపోయారు.

కొత్త పాలకులు వనరులు పోతం జేసి అన్నదాతకు మరింత జవం ఇస్తారేమో అనుకుంటే.. ఉన్న జీవం తీస్తున్నరు. సాగు మీద కేసీఆర్ సంతకాన్ని చెరిపే కుట్రలకు పాచికలు విసురుతున్నరు. అటు గోదావరి మీది కాళేశ్వరం ఇటు కృష్ణా మీది కల్వకుర్తి ప్రాజెక్టులు పండబెట్టిండ్రు. పంట భూములు ఎండబెట్టిండ్రు. చెరువులు నెర్రెలు బట్టినయి. యాళ్ల తప్పిన కరెంటయ్యింది. ఐదు నెల్ల కాపురం పదేండ్ల ఎన్కకుపోయింది. కేసీఆర్ రాజనీతిజ్ఞుడు. పాణం, పట్టం ఎప్పటికీ స్థిరం కాదని నమ్మిన స్థితప్రజ్ఞుడు. రాచరిక చరిత్ర, రాజకీయ చతురత తెలిసిన జ్ఞాని. అందుకే జరుగబోయే భవిష్యత్తు విధ్వంసాన్ని, విపత్తును ముందే పసిగట్టినట్టున్నడు. 2015 మార్చి 12న అప్పటి ఉమ్మడి నిజామాబాద్ జిల్లా సదాశివనగర్లోని పాత చెరువులో మిషన్ కాకతీయకు అంకురార్పణ చేసినప్పుడే కేసీఆర్ ఒక విన్నపం చేశారు. అప్పట్లో కాకతీయ రాజులు వేసిన ఓ శిలా శాసన సారాంశాన్ని తన తొలి ప్రసంగంలోనే ప్రస్తావించారు. 'మా రాజ్యంపై దండెత్తి వచ్చే శత్రు రాజులారా! మమ్ముల్ని ఓడించి మా రాజ్యం గుంజుకున్నా సరే.. బురుజులు, కోటలు కూల్చినా సరే.. మనుషులను చంపినా సరే.. కానీ, మేము నిర్మించిన చెరువులను మాత్రం ధ్వంసం చేయకండి. అవి ప్రజలకు అన్నం పెట్టే జీవనాధారాలు' అని కాకతీయులు రాసిపెట్టినట్టు చెప్పారు. ఆ శిలాక్షరాలు నేటి పాలకులకు కనువిప్పు కావాలని ఆశిద్దాం.

# జిల్లాను కల్తీ రహిత విత్తనాల జిల్లాగా తీర్చిదిద్దాలి

## - రాబోయే 30 రోజులు చాలా కీలకం..పోలీసు అధికారులు అగ్రికల్చర్ అధికారులు

## - సమన్వయంతో విధులు నిర్వహించాలి..పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ

**సిద్దిపేట** దుకాణాల్లో ఏజెంట్లు, మధ్యవర్తుల ముసుగులో కల్తీ విత్తనాలు విక్రయిస్తే క్రిమినల్ కేసులు,నకిలీ విత్తనాల విక్రయాలలో తరచూ కేసులు నమోదైతే పీడీ యాక్ట్ అమలు,అక్రమ రవాణా నియంత్రించేందుకు జిల్లా సరిహద్దులో నిఘా వ్యవస్థ పటిష్టం,నకిలీ విత్తనాలతో రైతులను మోసం చేయాలని చూస్తే సహించం,నకిలీ విత్తన అక్రమార్కులపై పీడియాక్ట్ అమలు చేస్తాం.నకిలీ విత్తనాలలో ఎంతటి వారున్నా వదిలిపెట్టం,సిద్దిపేట టాస్క్ ఫోర్స్ మరియు పోలీస్ స్టేషన్లో వారీగా ఏర్పాటు స్పెషల్ టాస్క్ ఫోర్స్ అధికారులు సిబ్బందితో కమిషనర్ కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించిన పోలీస్ కమిషనర్ బి. అనురాధ ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూనకిలీ విత్తనాలు మరియు పురుగుల మందులను అరికట్టుట గురించి జిల్లాలో ప్రత్యేక టాస్క్ ఫోర్స్ టీమ్స్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మండల స్థాయిలో మండల అగ్రికల్చర్ అధికారి మరియు సబ్ ఇన్స్పెక్టర్ ఇరువురు సమన్వయంతో విధులు నిర్వహించాలని సూచించారు.ప్రతి గ్రామం నుండి నకిలీ విత్తనాలు మరియు పురుగుల మందుల పై ఇన్ఫర్మేషన్ వచ్చే విధంగా రైతులతో సత్సంబంధాలు కొనసాగించాలని సూచించారు. గత మూడు సంవత్సరాల నుండి నకిలీ విత్తనాలు అమ్మిన వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగింది. మరియు యొక్క కదలికలను ఎప్పటికప్పుడు గమనించడం జరుగుతుంది. సంబంధిత నిందితులను బైండోవర్ చేయాలని సూచించారు.నకిలీ విత్తనాలు కలిగి ఉన్నా అమ్మిన వ్యక్తుల పై పీడీ యాక్ట్ చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి జైలుకు పంపడం జరుగుతుంది. జిల్లాలో ఏ ఒక్క రైతుకు కూడా నకిలీ విత్తనాలతో మోసపోకుండా చూసే




బాధ్యత వ్యవసాయ అధికారులు పోలీసు అధికారులు సూచించారు.రాబోవు, నెల రోజులు చాలా కీలకమని ట్రాన్స్పోర్ట్స్ మరియు ఫర్టిలైజర్ షాప్, సీడ్స్ షాప్స్ పై నిఘా ఉంచాలని, పాత నేరస్తుల యొక్క కదలికలను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని అధికారులకు సూచించారు.మండల స్థాయిలో వ్యవసాయ అధికారులు, సిబ్బంది పోలీస్ అధికారులు సిబ్బంది ఒక వాట్సప్ గ్రూపు ఏర్పాటు చేసుకుని ప్రతి విషయం షేర్ చేసుకుని సమన్వయంతో విధులు నిర్వహించాలన్నారు.షాప్ పేరు లేకుండా విత్తనాలు అమ్మే వారిపై కేసులు నమోదు చేయాలని సూచించారుగ్రామాలలో తిరుగుతూ విడి విత్తనాలు అమ్ముతారు ఎట్టి పరిస్థితిలో కొనుగోలు చేయవద్దని రైతులకు సూచించారు.

## జూన్ 28న ఇరాన్ అధ్యక్ష ఎన్నికలు





టెహరాన్ : గత వారం హెలికాప్టర్ ప్రమాదంలో ఇరాన్ అధ్యక్షుడు ఇబ్రహీం రైసీ మరణించడంతో అధ్యక్ష ఎన్నికలు జూన్ 28న నిర్వహించనున్నారు. . ఇరాన్ తాత్కాలిక అధ్యక్షుడు మహ్మద్ మొఖ్బర్ సోమవారం కొత్త పార్లమెంట్ను ఉద్దేశించి తొలిసారిగా ప్రసంగిస్తూ అధ్యక్ష ఎన్నికలపై ప్రకటన చేశారు. మంగళవారం పార్లమెంట్ కొత్త స్పీకర్ను కూడా ఎన్నుకుంటుందని భావిస్తున్నారు. ఇరాన్పై పశ్చిమ దేశాలు ఆంక్షలు విధించినప్పటికీ దేశానికి ఆదాయం సమకూర్చే కీలక వనరైన ముడి చమురు ఉత్పత్తిలో ఇరాన్ మెరుగైన ఫలితాలను సాధించిందని మొఖ్బర్ చెప్పారు. రైసి పాలనలో దేశం పురోగతి సాధించిందన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థ స్థిరంగా వుందన్నారు. ఇవన్నీ మన మత పెద్ద ఆయతుల్లా ఖమేని మార్గనిర్దేశంలో అధ్యక్షుడు రైసీ నిజాయితీతో చేసిన కృషి వల్లనే సాధ్యమయ్యాయని మొఖ్బర్ పేర్కొన్నారు. ఇరాన్ రాజ్యాంగం ప్రకారం అధ్యక్షుడు చనిపోయిన 50 రోజుల్లో తిరిగి ఎన్నికలు నిర్వహించాలి. ఆ ప్రకారమే రౌసీ స్థానంలో కొత్త అధ్యక్షుడిని జూన్ 28న ఎన్నుకుంటారు. గురువారం నుండి ఐదు రోజుల పాటు అభ్యర్థుల నమోదు ప్రక్రియ ప్రారంభమవు తుంది. మొఖ్బర్ కూడా ఈ ఎన్నికల్లో పోటీ చేయనున్నారు.

## బెంగాల్‌లో 'రెమాల్' లబీభత్సం కొనసాగుతున్న వర్షాలు



**కోల్‌కతా :** బెంగాల్‌లో రెమాల్ తుపాను బీభత్సం సృష్టించింది. ఈ తుపాను బెంగాల్‌లోని సాగర్ ఐలాండ్స్, బంగ్లాదేశ్‌లోని మంగ్లా పోర్టు సమీపంలోని ఖేపుపుర మధ్య ఆదివారం అర్ధరాత్రి సమయంలో తీరం దాటిందని భారత వాతావరణ శాఖ (ఐఎండి) అధికారులు సోమవారం ప్రకటించారు. బెంగాల్‌లో ఈ తుపాను కారణంగా ఆరుగురు మరణించినట్లు అధికారులు తెలిపారు. కోల్‌కత్తాలో గోడకూలి ఒకరు, దక్షిణ 24 పరగణాల జిల్లాలో చెట్టు మీద ఒకరు, పుర్బాలో విద్యుత్ షాక్‌తో ఇద్దరు మరణించారు. భారీ గాలులకు, వర్షాలకు అనేక చెట్లు, విద్యుత్ స్థంభాలు నెలకూలినట్లు అధికారులు తెలిపారు. తుపాను ప్రభావానికి హసన్నాబాద్, సందేశ్‌ఖలీ, గోసన, సాగర్, శ్యాంపుర, హరింఘత ప్రాంతాలకు ఎక్కువగా గురైనట్లు అధికారులు చెప్పారు. రోడ్లు పునరుద్ధరించడానికి, ప్రజలకు సహాయం చేయడానికి ఎన్‌డిఆర్‌ఎఫ్‌కు చెందిన 14 బృందాలు సోమవారం ఉదయం నుంచి నిర్విరామంగా పనిచేస్తున్నట్లు అధికారులు తెలిపారు. రెమాల్ తుపాను ప్రభావం త్రిపుర రాష్ట్రంపై కూడా పడింది. రాష్ట్రంలో అనేక ప్రాంతాల్లో వర్షాలు కురిసాయి. రాజధాని అగర్తల విమానాశ్రయంలో భారీగా నీరు చేరింది. దీంతో అనేక విమాన సర్వీసులను రద్దు చేశారు.కోల్‌కతా ఎయిర్‌పోర్టులోనూ అధికారులు ఆదివారం మధ్యాహ్నం నుంచి 21 గంటలపాటు విమాన సర్వీసులను రద్దు చేశారు. బెంగాల్‌లో ఈ తుపాను కారణంగా ఆరుగురు మరణించినట్లు అధికారులు తెలిపారు. కోల్‌కత్తాలో గోడకూలి ఒకరు, దక్షిణ 24 పరగణాల జిల్లాలో చెట్టు మీద ఒకరు, పుర్బాలో విద్యుత్ షాక్‌తో ఇద్దరు మరణించారు. భారీ గాలులకు, వర్షాలకు అనేక చెట్లు, విద్యుత్ స్థంభాలు నెలకూలినట్లు అధికారులు తెలిపారు.

## ఆ యాడ్స్‌ను బిజెపి ఆపాల్సిందే...



న్యూఢిల్లీ : తృణమూల్‌కు వ్యతిరేకంగా ప్రచురిస్తున్న అవమానకరమైన యాడ్‌లను ఆపాలంటూ బిజెపిని కలకత్తా హైకోర్టు ఆదేశించిన నేపథ్యంలో ఆ ఆదేశాలకు వ్యతిరేకంగా బిజెపి దాఖలు చేసిన పిటిషన్‌ను విచారించేందుకు సుప్రీంకోర్టు సోమవారం తిరస్కరించింది. ఈ ఆదేశాల విషయంలో జోక్యం చేసుకోలేమని స్పష్టం చేసింది. లోక్‌సభ ఎన్నికల సందర్భంగా అఖిల భారత తృణమూల్ కాంగ్రెస్‌కు సంబంధించి అవమానకరంగా రూపొందించిన వాణిజ్య ప్రకటనలు ప్రచురించకుండా నిలువరించాలని బిజెపిని ఆదేశిస్తూ కలకత్తా హైకోర్టు ఆదేశాలు జారీచేసింది. ఆ యాడ్స్ ఎన్నికల నిబంధనావళిని ఉల్లంఘిస్తున్నాయని, అప్రతిష్టపాల్జేసేలా వున్నాయని జస్టిస్ జె.కె.మహేశ్వరి, జస్టిస్ కె.వి.విశ్వనాథ్‌లతో కూడిన సుప్రీం వెకేషన్ బెంచ్ పేర్కొంది. 'మేం వాణిజ్య ప్రకటనలు చూశాం నిజానికి ఆ యాడ్‌లు చాలా అవమానకరంగా వున్నాయి. మీరు మంచివారని మీరు చెప్పుకోవచ్చు, కానీ ఈ దారుణాన్ని పెంపొందించేందుకు మేం సాయం చేయాలనుకోవడం లేదు."
అని జస్టిస్ విశ్వనాథ్ పేర్కొన్నారు. వాస్తవాల ఆధారంగా ఆ వాణిజ్య ప్రకటనలు రూపొందాయంటూ బిజెపి తరపున సీనియర్ న్యాయవాది పి.ఎస్.పట్వాలియా చేసిన వాదనలను కొట్టిపారేశారు. 'ఇవేమీ ఓటర్లకు ఉపయోగపడేది కావు, దిగజార్చేవి." అని న్యాయమూర్తి వ్యాఖ్యానించారు. "ఇంక ఈ విషయాన్ని పదేపదే ప్రస్తావించకండి, దీంట్లో మేం జోక్యం చేసుకోవాలనుకోవడం లేదు." అని జస్టిస్ మహేశ్వరి స్పష్టం చేశారు.

## ఈ ఘోరాన్ని వెంటనే ఆపండి : ఇజ్రాయెల్ కు ఐ.రా.స హెచ్చరిక



న్యూయార్క్ : రఫాలో ఇజ్రాయెల్ విరుచుకుపడుతూ చేస్తున్న దాడిని ప్రపంచ దేశాలు ముక్త కంఠంతో వ్యతిరేకిస్తున్నాయి. 45 మంది సామాన్య పౌరుల ప్రాణాలను బలిగొన్న ఈ ఘటనను తీవ్రంగా తప్పుబడుతున్నాయి. తాజాగా ఐక్యరాజ్య సమితి ఇజ్రాయెల్ ప్రభుత్వ చర్యలపై తీవ్ర స్థాయిలో ఆగ్రహాన్ని వ్యక్తం చేసింది. ఎట్టిపరిస్థితుల్లోనూ ఈ ఘోరాన్ని వెంటనే ఆపాలని తీవ్ర స్వరంతో ఇజ్రాయెల్ ను హెచ్చరించింది.ఆశ్రయం కోరిన సామాన్యులపై జరిగిన దాడి ఇది : ఐరాస ప్రధాన కార్యదర్శి ఆంటోనియో గుటెరస్ ఐరాస ప్రధాన కార్యదర్శి ఆంటోనియో గుటెరస్ ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. గాజాలో అసలు సురక్షిత ప్రాంతమే లేదని, ఈ ఘోరాన్ని వెంటనే ఆపాలని ఎక్స్ వేదికగా కోరారు. రఫాలో ఆదివారం రాత్రి ఇజ్రాయెల్ భీకర దాడులకు పాల్పడింది. ఈ ఘటనలో 45 మంది పాలస్తీనా పౌరులు ప్రాణాలు కోల్పోయారు. 200 మందికిపైగా గాయపడ్డారు. ఇప్పటి వరకు గాజా పోరులో అత్యంత పాశవికమైన దాడుల్లో ఒకటిగా దీన్ని పేర్కొంటున్నారు. దాడి జరిగిన తల్ అల్ సుల్తాన్ ప్రాంతాన్ని సురక్షితమైనదిగా ఇజ్రాయెలే ప్రకటించింది. దీంతో చాలా మంది ఇక్కడకు వచ్చి తలదాచుకుంటున్నారు. ఇప్పుడు ఆ ప్రాంతంపైనే దాడి చేయడం తీవ్ర విమర్శలకు దారితీస్తోంది. రఫాపై ఇజ్రాయెల్ దాడికి సంబంధించిన ఫొటోలు, వీడియోలు చూస్తుంటే.. ఎంత హెచ్చరించినా ఇజ్రాయెల్ యుద్ధరీతిలో మార్పు రావడం లేదనే విషయం స్పష్టమవుతోందని ఐరాస మానవ హక్కుల విభాగం హై కమిషనర్ వోల్కర్ టర్క్ అన్నారు.

## రంజిత్‌సింగ్ హత్య కేసులో డేరా బాబా నిర్దోషి...




డేరా సచ్చా సౌదా చీఫ్ గుర్మీత్ రామ్ రహీమ్ సింగ్ అలియాస్ డేరా బాబా.. తన మేనేజర్ రంజిత్ సింగ్ నిర్దోషిగా బయటపడ్డాడు.రంజిత్ సింగ్ హత్య కేసులో గుర్మీత్ నిర్దోషి అని పంజాబ్-హర్యానా హైకోర్టు ప్రకటించింది. డేరా బాబాతోపాటు మరో నలుగురు దోషులను కూడా హైకోర్టు దోషులుగా పేర్కొంది. కింది కోర్టు ఆ ఐదుగురిని దోషులుగా పేర్కొంటూ ఇచ్చిన తీర్పును కొట్టివేసింది. డేరా బాబా దగ్గర మేనేజర్‌గా పనిచేసిన రంజిత్ సింగ్ 2002 జూలై 10న హర్యానా రాష్ట్రం కురుక్షేత్ర జిల్లాలోని ఖాన్‌పూర్ కొలియన్ గ్రామంలో దారుణ హత్యకు గురయ్యారు. అతడు తన పొలంలో పనిచేస్తుండగా చంపేశారు. ఈ కేసులో సమగ్ర దర్యాప్తు జరిపిన సీబీఐ.. 2007లో ఆరుగురు నిందితులపై చార్జిషీట్ దాఖలు చేసింది. 2008లో అభియోగాలు నమోదు చేయగా.. 2021 అక్టోబర్ 1న కింది కోర్టు ఈ కేసులో కీలక తీర్పు వెలువరించింది. డేరా బాబాతోపాటు మరో నలుగురిని దోషులుగా నిర్ధారించింది. ఇప్పుడు పంజాబ్-హర్యానా హైకోర్టు కింది కోర్టు ఇచ్చిన తీర్పును కొట్టివేసింది. ఆ కోర్టు దోషులుగా నిర్ధారించిన ఐదుగురిని నిర్దోషులుగా ప్రకటించింది. కాగా డేరా బాబాపై ఈ హత్యకేసు మాత్రమేగాక తన ఆశ్రమంలోని ఇద్దరు మహిళలపై లైంగిక దాడికి పాల్పడ్డాడట్లుగా కేసు ఉంది. ఈ కేసులో గర్మీత్‌ను దోషిగా తేల్చిన కోర్టు.. 20 ఏళ్ల జైలుశిక్ష విధించింది. దాంతో గత నాలుగేళ్లుగా జైల్లో ఉంటున్న ఇప్పటికే ఏడు సార్లు పెరోల్‌పై బయటికి వచ్చాడు.

## సాహిత్యానికి ఇంద్రగంటి సేవలు

తెలుగు సాహితీ ప్రపంచంలో సుపరిచితులైన సాహితీవేత్త ఇంద్రగంటి శ్రీకాంతశర్మ. ఆయన స్పృశించని సాహితీ ప్రక్రియ దాదాపు లేదనే చెప్పాలి. పండిత వంశంలో జన్మించి, సాహితీ వారసత్వాన్ని పుణికి పుచ్చుకుని, సినిమా పాటలు రాసిన కవిగా, పండితునిగా, కథా రచయితగా, పత్రికా సంపాదకునిగా, ఇంద్రగంటి శ్రీకాంతశర్మ ప్రత్యేక గుర్తింపు పొందారు. తూర్పు గోదావరి జిల్లా, రామచంద్ర పురంలో శ్రీకాంత శర్మ మే 29 1944 న జన్మించారు. ఆయన తండ్రి ఇంద్రగంటి హనుమచ్ఛాస్త్రి గొప్ప కవి. తెలుగు పొట్టి కథలకు "కథానిక" అనే అద్భుతమైన పేరు సూచించి, ఆ సాహితీ ప్రక్రియకు ఒక సమున్నత స్థానాన్ని కల్పించిన హనుమచ్ఛాస్త్రి గొప్ప కవి కావడం మూలాన, చిన్ననాటి నుండే సాహిత్య వాతావరణం లో పెరిగిన శ్రీకాంత శర్మ, విద్యార్థి దశలోనే రచనా వ్యాసంగం చేపట్టారు. తెలుగులో ఎం. ఏ. పట్టభద్రులై, తర్వాత అభ్యుదయ కవిగా శర్మ పేరొందారు. అనేక? లలిత గేయాలు కవితలు, సాహిత్య వ్యాసాలతో పాటు రేడియో నాటికలు, నాటకాలు, డాక్యుమెంటరీలు, సంగీత రూపకాలను రచించారు. జన్మనిచ్చిన పితృ దేవుల వారసత్వాన్ని నిలబెట్టడంతో పాటు, అర్థవంతమైన రచనలెన్నో చేసి, సాహితీ ప్రియుల హృదయాలలో చెరగని ముద్ర వేశారు శ్రీకాంత శర్మ. అపురూపమైన భావావేశం సొంతం చేసుకొని, ఆవేశాన్నైనా, ఆవేదననైనా అక్షరాల్లో లయబద్ధంగా అమర్చ గలగడం, పాఠకుల మనసులతో పాటు, మెదళ్ళనీ రచనల ద్వారా కదిలించ గలగడం శ్రీకాంత శర్మ ప్రత్యేకతలు. పలు తెలుగు సినిమాల్లో ఆయన పాటలు రాశారు. 'కృష్ణావతారం', 'నెలవంక', 'రావుగోపాల రావు', 'రెండుజెళ్ల సీత', 'పుత్తడి బొమ్మ', 'చైతన్య రథం' వంటి చిత్రాల్లో శ్రీకాంత శర్మ పాటలు రాశారు. తన కుమారుడు ఇంద్రగంటి మోహనకృష్ణ తెరకెక్కించిన 'సమ్మోహనం' సినిమాలోనూ ఆయన పాటను రాశారు. ఆంధ్రజ్యోతి వారపత్రికలో ఉప సంపాదకులుగా ఉద్యోగ జీవితం మొదలు పెట్టినా, కొంతకాలం సినిమా రంగంలో పని చేసినా, ఆలిండియా రేడియోలో అడుగు పెట్టాకనే శ్రీకాంతశర్మ సృజనాత్మకత పూర్తిగా రెక్కలు విప్పుకుంది. ఆయన రచించిన ఎన్నో సంగీత రూపకాలు జాతీయ స్థాయిలో బహుమతులు అందు కున్నాయి. ఆయన రచించిన లలిత గీతాలు ఈనాటికీ బహుళ ప్రాచుర్యంలో ఉన్నాయి. తెలుగు నాటక రంగానికీ, తెలుగు సాహిత్య రంగానికీ ఆయన చేసిన కృషి ఎన్నదగినది.1976లో ఆకాశవాణి విజయ వాడ కేంద్రంలో అసిస్టెంట్ ఎడిటర్ గా శర్మ చేరాడు. తెలుగు ప్రసంగాల శాఖకు ప్రముఖ ఆధ్యాత్మిక ప్రాసంగికులు ఉషశ్రీకి సహాయకునిగా సంస్కృత కార్యక్రమాలు నిర్వహించారు. శర్మ వివిధ పత్రికలలో గేయాలు, కవితలు, సాహిత్య వ్యాసాలు వ్రాశారు. అనేక రేడియో నాటికలు, నాటకాలు, డాక్యుమెంటరీలు, సంగీత రూపకాలు రచించారు. రేడియో ప్రసంగాలు చేశాడు. 1994లో ప్రోగ్రాం ఎగ్జిక్యూటివ్ గా నిజామాబాద్ కేంద్రంలో పని చేశాడు. 1995లో స్వచ్ఛంద పదవీ విరమణ చేసి ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక సంపాదకులుగా చేరారు. 1977లో అనుభూతి గీతాలు కవితా సంపుటికి ఫ్రీవర్స్ ఫ్రంట్ పురస్కారం, 1979లో నూతలపాటి సాహితీ పురస్కారం, 1981లో ఆకాశవాణి వార్షిక పోటీలలో అమరామరం డాక్యుమెంటరీకి ప్రథమ బహుమతి, 1981లో ఆకాశవాణి వార్షిక పోటీలలో వర్షానందిని సంగీత రూపకానికి ప్రథమ బహుమతి, 1986లో ఆకాశవాణి వార్షిక పోటీలలో నేనుకాని నేను సృజనాత్మక రూపకానికి ప్రథమ బహుమతి, 1988లో ఆకాశవాణి వార్షిక పోటీలలో మాటా – మౌనం సంగీత రూపకానికి ప్రథమ బహుమతి, 1988లో ఆకాశవాణి వార్షిక పోటీలలో నిశ్శబ్దగమ్యానికి ద్వితీయ బహుమతి, 1990లో ఆకాశవాణి వార్షిక పోటీలలో మెట్లకు ద్వితీయ బహుమతి, తదితరాలు సొంతం చేసుకున్నారు. ఆయన సతీమణి ఇంద్రగంటి జానకీబాల ప్రముఖ రచయిత్రి. నవలా రచయిత్రిగా, రేడియో కళాకారిణిగా, లఘు కథల రచయిత్రిగా, కవయిత్రిగా సుపరిచితులు. కుమార్తె కిరణ్మయి కూడా లఘు చిత్రాలు తీస్తూ తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చు కున్నారు. కుమారుడు ఇంద్రకంటి మోహన కృష్ణ సినీ దర్శకునిగా మంచి గుర్తింపు పొందారు. దర్శకునిగా ఆయన తొలి చిత్రం 2004లో గ్రహణంకు భారత జాతీయ చలన చిత్ర పురస్కారం, ఉత్తమ నూతన దర్శకులుగా నంది పురస్కారంతో పాటు ఆ సినిమాకు 11 అవార్డులు దక్కడం విశేషం. 2006లో మాయాబజార్, 2008 లో అష్టా చమ్మా, 2011లో గోల్కొండ హైస్కూల్, 2013లో అంతకు ముందు ఆ తర్వాత ( ఉత్తమ కథా రచయిత గా నంది అవార్డు), 2015లో బందిపోటు, 2016లో జెంటిల్ మాన్, 2017 లో అమీతుమీ, 2018లో సమ్మోహనం, 2020లో వి. తదితర చిత్రాలలో తన ప్రతిభను చాటారు. పలు తెలుగు సినిమాల్లో ఆయన పాటలు రాశారు. 'కృష్ణావతారం', 'నెలవంక', 'రావుగోపాల రావు', 'రెండుజెళ్ల సీత', 'పుత్తడి బొమ్మ', 'చైతన్య రథం' వంటి చిత్రాల్లో శ్రీకాంత శర్మ పాటలు రాశారు. తన కుమారుడు ఇంద్రగంటి మోహనకృష్ణ తెరకెక్కించిన 'సమ్మోహనం' సినిమాలోనూ ఆయన పాటను రాశారు. ఆంధ్రజ్యోతి వారపత్రికలో ఉప సంపాదకులుగా ఉద్యోగ జీవితం మొదలు పెట్టినా, కొంతకాలం సినిమా రంగంలో పని చేసినా, ఆలిండియా రేడియోలో అడుగు పెట్టాకనే శ్రీకాంతశర్మ సృజనాత్మకత పూర్తిగా రెక్కలు విప్పుకుంది. ఆయన రచించిన ఎన్నో సంగీత రూపకాలు జాతీయ స్థాయిలో బహుమతులు అందు కున్నాయి. ఆయన రచించిన లలిత గీతాలు ఈనాటికీ బహుళ ప్రాచుర్యంలో ఉన్నాయి. తెలుగు నాటక రంగానికీ, తెలుగు సాహిత్య రంగానికీ ఆయన చేసిన కృషి ఎన్నదగినది. 1976లో ఆకాశవాణి విజయ వాడ కేంద్రంలో అసిస్టెంట్ ఎడిటర్ గా శర్మ చేరాడు. తెలుగు ప్రసంగాల శాఖకు ప్రముఖ ఆధ్యాత్మిక ప్రాసంగికులు ఉషశ్రీకి సహాయకునిగా సంస్కృత కార్యక్రమాలు నిర్వహించారు. శర్మ వివిధ పత్రికలలో గేయాలు, కవితలు, సాహిత్య వ్యాసాలు వ్రాశారు.

# విటమిన్స్ కోసం సప్లిమెంట్స్ తీసుకుంటున్నారా......



శరీరం ఆరోగ్యంగా ఉండాలంటే సమతుల్య ఆహారం తినాలి. అప్పుడే శారీరక ఆరోగ్యానికి కావాల్సిన పోషకాలు అందుతాయి. అయితే చాలా మంది కూరగాయలు, పండ్లు రెగ్యులర్ గా తినడానికి ఇష్టపడరు. వీటిని రెగ్యులర్ గా తీసుకోకపోతే శరీరంలో వివిధ రకాల విటమిన్లు, మినరల్స్ లోపిస్తాయి. రకరకాల వ్యాధుల బారిన పడతారు. దీంతో చాలా మంది విటమిన్లు, మినిరల్స్ కోసం సప్లిమెంట్లను ఆశ్రయిస్తారు. మార్కెట్‌లో లభించే సప్లిమెంట్లను తీసుకోవడం ద్వారాశరీరంలోని విటమిన్, మినరల్ లోపాలను భర్తీ చేసుకుంటారు అయితే ఇటీవలి పరిశోధనలో ఈ సప్లిమెంట్లను తీసుకునే అలవాటుపై సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఈ ధోరణి ప్రయోజనకరమైనది కాదని వెల్లడించింది. కొన్ని సందర్భాల్లో శరీరంలోని సమ్మేళనాల కొరతను తీర్చడానికి త్వరగా పోషకాలను అందించే సప్లిమెంట్లను తీసుకోవడం అవసరం కావచ్చు. అయితే సప్లిమెంట్స్‌పై ఆధారపడే జీవితం అస్సలు వాంఛనీయం కాదు. ఎక్కువ సప్లిమెంట్లను తీసుకోవడం వలన శరీరానికి మంచి కంటే ఎక్కువ హాని జరుగుతుందని హెచ్చరిస్తున్నారు. పరిశోధనలోని నివేదికలో వెల్లడించిన కొన్ని సప్లిమెంట్ల గురించి ఈ రోజు తెలుసుకుందాం.. చాలా మంది త్వరగా బరువు తగ్గడానికి సప్లిమెంట్లపై ఆధారపడతారు. ఈ ఉత్పత్తులన్నీ వేర్వేరు పదార్థాలను కలిగి ఉంటాయి. US ఏజెన్సీ FDA ఇటువంటి సప్లిమెంట్లను తీసుకోవడానికి అనుమతివ్వలేదు. ఇటువంటి సప్లిమెంట్లు గుండె జబ్బుల ప్రమాదాన్ని పెంచుతాయి. ఒకొక్కసారి మరణానికి కూడా దారితీయవచ్చు. చాలా మంది ఎనర్జీ లెవల్స్ పెంచడానికి కెఫిన్ సప్లిమెంట్స్ వాడుతుంటారు. ఈ సప్లిమెంట్ కంటే కాఫీ మంచిది. ఈ సప్లిమెంట్ అధిక మోతాదులో శరీరంలోకి ప్రవేశిస్తే.. అది కార్డియాక్ అరెస్ట్‌తో సహా అనేక గుండె జబ్బులకు దారితీస్తుంది.కాల్షియం సప్లిమెంట్స్ కూడా ఆరోగ్యానికి మంచిది కాదు. మహిళలు తరచుగా వీటిని తీసుకుంటారు. అయితే వైద్యుల సలహా మేరకే ఈ కాల్షియం సప్లిమెంట్స్ ను తీసుకోవాలి. ఈ సప్లిమెంట్‌ను ఎక్కువ రోజులు తీసుకుంటే కిడ్నీ స్టోన్ సమస్యలు వస్తాయి. విటమిన్ ఇ సప్లిమెంట్స్ కూడా శరీరానికి మంచిది కాదు. ఈ సప్లిమెంట్‌ను ఎక్కువగా తీసుకోవడం వల్ల బ్రెయిన్ హెమరేజ్ వస్తుంది. ఈ విటమిన్ సప్లిమెంట్ అధిక వినియోగం పురుషులలో ప్రోస్టేట్ క్యాన్సర్ ప్రమాదాన్ని పెంచుతుంది.

# దీర్ఘకాలిక మలబద్ధక సమస్యకు ఇది సింపుల్ చిట్కా..



మలబద్ధకం కూడా ఆరోగ్య సమస్య. దీంతో మరిన్ని ఆరోగ్య వస్తాయి. ముఖ్యంగా అనారోగ్యకరమైన ఆహారం తీసుకోవడం, సరైన జీవనశైలి అనుసరించకపోవడం, ఎక్సర్సైజులు వంటివి చేయకపోవడం దీనికి ప్రధాన కారణం.ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం కొన్ని ఆహారాలు మన డైట్లో చేర్చుకుంటే దీనికి చక్కని రెమిడి లభిస్తుంది తృణధాన్యాలు..ఆరోగ్య నిపుణులు అభిప్రాయం ప్రకారం తృణధాన్యాలు ఫైబర్ అధిక మోతాదులో ఉంటుంది. ఇది మీ ప్రతిరోజు డైలీ డైటులో చేర్చుకోవడం వల్ల మలబద్ధక సమస్యకు చెక్ పెట్టొచ్చు, ధాన్యాలు మీ డైట్ లో చేర్చుకోవాలి ఇలాంటి పప్పులతో ఫుడ్ తయారు చేసుకుంటే మంచిది అంతే కాదు వీటితో ఉడకపెట్టి స్నాక్స్ మాదిరి కూడా తయారు చేసుకోవచ్చు ఇందులో ప్రోటీన్ అధిక శాతం ఉంటుంది. ఓట్స్..ఓట్స్, పోహాలో కూడా ఫైబర్ అధిక మోతాదులో ఉండటం వల్ల దీర్ఘకాలిక మలబద్ధక సమస్యకు చెక్ పెడుతుంది. అంతేకాదు ఇది బ్రేక్ ఫాస్ట్ లో తీసుకుంటే కూడా హెవీగా అనిపించదు. ఆరోగ్యకరమైన పేగు కదలికకు తోడ్పడుతుంది. నిపుణుల అభిప్రాయం ప్రకారం గింజలు, విత్తనాలు కూడా మీ డైట్ లో చేర్చుకుంటే ఫైబర్స్ అధికంగా ఉండే సమస్యకు చెక్ పెడతాయి, ఫ్లాక్ సీడ్స్ గుమ్మడి గింజలు, చియా గింజలు, వాల్నట్స్, పిస్తా ,బాదం వంటివి చేర్చుకోవాలి.వీటితో ఆరోగ్యకరమైన డ్రింక్ కూడా తయారు చేసుకోవచ్చు. పుదీనా, జిలకర్ర యాడ్ చేసుకుని బటర్ మిల్క్ తయారు చేసుకున్న మలబద్ధక సమస్యకు ఎఫెక్ట్ గా పని చేస్తుంది. కూరగాయలు.. కూరగాయలు బీన్స్, గోరుచిక్కుడు వంటివి డైట్ లో చేర్చుకోవాలి ఇందులో అధిక మోతాదులో ఫైబర్ ఉంటుంది. పిల్లలకు కూడా ఆరోగ్యకరమైన కూరగాయలతో సూప్ కూడా తయారు చేసుకుని పిల్లలకు పెట్టొచ్చు 2018 నివేదిక ప్రకారం ఆరు శాతం మంది ఇండియన్స్ మలబద్ధక సమస్యతో బాధపడుతున్నారు ఇది సరైన జీవనశైలి అనుసరించకపోవడమే ప్రధాన కారణం.

# వేసవిలో తక్కువగా చెమట పడుతుందా.....



మే నెలలోనే పలు రాష్ట్రాల్లో ఉష్ణోగ్రత 40 డిగ్రీల సెల్సియస్ దాటింది. ఈ పరిస్థితుల్లో ఇంట్లో నుంచి బయటకు వచ్చారంటే చాలు చెమటలు పట్టడం మొదలవుతుంది. చాలామంది బట్టలు చెమటతో తడిసిపోవడం చూస్తూనే ఉన్నాం. అయితే చెమట పట్టడం వల్ల చర్మం ఎర్రబడడం వంటి సమస్యలు రావచ్చు. మన చర్మం నుండి చెమట ద్వారా శరీరంలోని మురికి బయటకు వస్తుంది. అందువల్ల ఇది మనల్ని ఆరోగ్యంగా ఉంచడంలో కూడా సహాయపడుతుంది. కానీ తీవ్రమైన సూర్యరశ్మి, వేడి లేదా ఎక్కువ సేపు పనిచేసినప్పటికీ చెమట పట్టని లేదా చాలా తక్కువ చెమట పడుతున్న వ్యక్తులు చాలా మంది ఉన్నారు. చాలా మంది దీనిని సాధారణమైనదిగా భావించి విస్మరిస్తుంటారు. దాని పై అస్సలు శ్రద్ధ చూపరు. కానీ ఇది సాధారణం కాదంటున్నారు నిపుణులు. ఇది ఎప్పుడైనా తీవ్రమయ్యే సమస్యగా మారుతుందంటున్నారు. వేసవిలో మీకు ఇతరుల కంటే తక్కువ చెమట పట్టినట్లయితే, అది మంచి సంకేతం కాదు. ఈ సమస్యను వైద్య భాషలో అన్హైడ్రోసిస్ అంటారు. విపరీతమైన వేడిలో కూడా చెమట పట్టకపోవడం లేదా తక్కువ చెమట పట్టడం ఆరోగ్యానికి మంచిది కాదు. ఇది శరీరంలో హీట్ స్ట్రోక్ ప్రమాదాన్ని పెంచుతుంది. తీవ్రమైన సూర్యరశ్మి, వేడి తర్వాత లేదా చాలా వ్యాయామం చేసిన తర్వాత కూడా ఒక వ్యక్తికి చెమట పట్టకపోతే, దాని గురించి వైద్యుడిని సంప్రదించాలి. తద్వారా ఏదైనా తీవ్రమైన సమస్యను నివారించవచ్చు. చెమట పట్టకపోవడానికి అనేక కారణాలు ఉండవచ్చు. వాటిలో ఒకటి జన్యుపరమైన కారణం లేదా కొన్ని మందులు ఉన్నాయి. దీని దుష్ప్రభావాలు చెమటను కలిగించవు. అలాగే, సిరల్లో ఒత్తిడి లేదా దెబ్బతినడం వల్ల, తక్కువ చెమట ఉంటుంది.

# కొబ్బరినీళ్ళ రోజు తాగితే ఏమవుతుంది?




వేసవికాలం అంటేనే ఎప్పుడూ ఏదో ఒకటి తాగాలి అనిపిస్తూ ఉంటుంది. చల్లగా తీయగా ఏదైనా తాగుతూ ఉంటే ముఖ్యంగా వేసవికాలంలో కడుపుకి హాయిగా ఉంటుంది. అలా అని ఎప్పుడూ మంచినీళ్ళే తాగాలి అంటే బోర్ కొడుతుంది. అలాకాకుండా బయట ఫ్రూట్ జ్యూస్ తాగడం వల్ల ఆరోగ్యం పాడవుతుంది. ఇక కూల్ డ్రింక్స్ కి ఎంత దూరంగా ఉంటే అంత మంచిది. ఇలాంటి సమయంలోనే వేసవికాలంలో వేడి తాపాన్ని తీర్చగలిగే పానీయం కొబ్బరినీళ్లు. డిటాక్స్ డ్రింక్: కొబ్బరి నీళ్లల్లో ఎక్కువగా ఉండే పొటాషియం మన శరీరంలో ఉన్న వ్యర్థ పదార్థాలను పూర్తిగా తొలగించగలదు. అంతేకాకుండా కొబ్బరి నీళ్లలో ఉండే ఆంటీ ఆక్సిడెంట్లు మన కాలేయం ఆరోగ్యంగా పనిచేయడానికి ఉపయోగపడతాయి. కాబట్టి కొబ్బరి నీళ్లను సమర్ డ్రింక్ లా మాత్రమే కాక డీటాక్స్ డ్రింక్ గా కూడా తాగవచ్చు.జీర్ణక్రియ మెరుగుదల:

కొబ్బరి నీళ్ల వల్ల శరీరంలో ఉండే ఉష్ణోగ్రత కూడా తగ్గుతుంది. మన కడుపుని శాంత పరచడం మాత్రమే కాక పేగుల కదలికను కూడా సులువుగా చేస్తుంది. దీనివల్ల మన జీర్ణ వ్యవస్థ మెరుగ్గా పనిచేస్తుంది. కొబ్బరి నీళ్లు తాగడం వల్ల జీర్ణక్రియ బాగా జరిగి మలబద్ధకం వంటి సమస్యలు మన దరిదాపుల్లోకి రాకుండా చేస్తుంది. ఎసిడిటీ నుంచి వెంటనే విముక్తి: ఎసిడిటీతో బాధపడేవాళ్లు కొబ్బరి నీళ్ళు తాగడం చాలా మంచిది. కొబ్బరి నీళ్లలో ఉండే ఆల్కలీన్ గుణాలు ఎసిడిటీకి వెంటనే చెక్ పెడతాయి. అంతేకాకుండా మన శరీరంలో ఉండే పీహెచ్ లెవెల్స్ ని కూడా బ్యాలెన్స్ చేస్తాయి. రోగ నిరోధక శక్తి: కొబ్బరి నీళ్లలో యాంటీ ఆక్సిడెంట్లు, ఫ్రీ రాడికల్స్ తో సమర్థవంతంగా పోరాటం చేస్తాయి. దీనివల్ల మన శరీర రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. చిన్న చిన్న ఇన్ఫెక్షన్స్ నుంచి కొబ్బరి నీళ్లు మన శరీరాన్ని సంరక్షిస్తాయి. అంతేకాకుండా కొబ్బరి నీళ్లలో పుష్కలంగా దొరికే ఆంటీ బ్యాక్టీరియల్ గుణాలు, పైరిడాక్సిన్ విటమిన్లు, ఫోలేట్స్ మన ఇమ్యూనిటీని మెరుగుపరుస్తాయి. గర్భిణీ స్త్రీలకు మంచి ఔషధం:కొబ్బరి నీళ్లలో ఉండే సహజ తీయదనం వల్ల షుగర్ వ్యాధితో బాధపడుతున్న వాళ్లు కూడా కొబ్బరి నీళ్లను తక్కువ మోతాదులో తీసుకోవచ్చు. ఇక గర్భిణీ స్త్రీలకు కొబ్బరినీళ్లు మంచి ఔషధంగా చెప్పుకోవచ్చు. అందులో ఉండే విటమిన్ బి 9 కడుపులో ఉండే బిడ్డ ఎదుగుదలకు తోడ్పడుతుంది. ప్రెగ్నెన్సీ సమయంలో ఎక్కువగా వచ్చే జీర్ణ సమస్యలు, ఎసిడిటీ, హైపర్ టెన్షన్ వంటివి కూడా కొబ్బరినీళ్ళ వల్ల తగ్గిపోతాయి.

# థైరాయిడ్ సమస్యలు ఉన్నవారు ఈ ఆహారాలు తినకూడదు....

ఆహారం సరిగా లేకపోతే చాలా సమస్యలు ఎదురవుతాయి. ఇటీవలి కాలంలో రక్తపోటు, గుండె సమస్య వంటి థైరాయిడ్ సమస్యలు కూడా పెరిగిపోతున్నాయి. థైరాయిడ్ సమస్య ఉన్నవారికి ఆహారం చాలా ముఖ్యం. కొన్ని ఆహారాలు తినాలి, కొన్ని ఆహారాలకు దూరంగా ఉండాలి. లేదంటే ఆరోగ్య సమస్య పెరుగుతుంది. ఇది బరువు తగ్గడం, నిద్రలేమి, దాహం, అధిక చెమట, బలహీనత, ఆందోళనకు కూడా కారణమవుతుంది. ఇది ఆరోగ్యంపై ప్రభావం చూపుతుంది. మరి థైరాయిడ్ ఉన్నవారు ఏ పదార్థాలు తినకూడదో తెలుసుకుందాం. క్యాబేజీ, క్యాలీఫ్లవర్: థైరాయిడ్ సమస్యలు ఉన్నవారు క్యాలీఫ్లవర్, క్యాబేజీని తినకూడదు. ఇందులోని గిటార్నాయిడ్స్ కంటెంట్ థైరాయిడ్ సమస్యల ప్రమాదాన్ని పెంచుతుంది. సోయా ఉత్పత్తులు: టోఫు, సోయా పాలు, సోయాబీన్స్‌తో సహా సోయా ఉత్పత్తులు గోయిట్రోజెన్‌లు అనే సమ్మేళనాలను కలిగి ఉంటాయి. ఇది పెద్ద మొత్తంలో వినియోగించినప్పుడు థైరాయిడ్ హార్మోన్ ఉత్పత్తికి ఆటంకం కలిగిస్తుంది. మాంసం: థైరాయిడ్ సమస్య ఉన్నవారు మాంసాహారానికి దూరంగా ఉండాలి. ఇది సంతృప్త కొవ్వు, కొలెస్ట్రాల్ స్థాయిలను పెంచుతుంది. థైరాయిడ్ రోగులకు ఇది మరింత హానికరం. ఇది శరీర ఉష్ణోగ్రత అసాధారణ స్థాయికి పెరుగుతుంది. నట్స్: థైరాయిడ్ సమస్య




ఉన్న కొందరికి గింజలను జీర్ణం చేయడం కష్టంగా ఉంటుంది. ఎందుకంటే వాటిలో ఆక్సలేట్, ఫైటేట్ ఎక్కువగా ఉంటాయి. టీ లేదా కెఫిన్ ఉత్పత్తులు: టీ లేదా కెఫిన్ ఉత్పత్తులు థైరాయిడ్ గ్రంధిని ప్రభావితం చేస్తాయి. ఇది క్రమంగా మీ రక్తంలో థైరాయిడ్ స్థాయిని పెంచుతుంది. ఇది కొందరిలో గొంతు నొప్పిని కూడా కలిగిస్తుంది. కొన్ని కూరగాయలు: టమోటాలు, మిరపకాయలు, వంకాయలు, బంగాళదుంపలు థైరాయిడ్ సమస్య ఉన్నవారికి పనికిరానివి. అందుకే థైరాయిడ్ సమస్యలు ఉన్నవారు వైద్యుల సూచనల మేరకు ఈ కూరగాయలకు దూరంగా ఉండటం మంచిది.

# స్విమ్మింగ్ పూల్‌లో స్నానం చేసిన తర్వాత ఈ తప్పులు చేయకండి....!



వేసవి కాలంలో ప్రజలు ఈత కొలనులో స్నానానికి వెళతారు. పిల్లల నుండి పెద్దల వరకు ప్రతి ఒక్కరూ కొలనులో ఈత కొట్టడానికి ఇష్టపడతారు. అయితే మండే వేడి, ఎండలో స్నానం చేసే సమయంలో, తర్వాత గుర్తుంచుకోవలసిన అనేక విషయాలు ఉన్నాయి.శుభ్రమైన కొలనుల్లోనే స్నానం చేయాలని వైద్యులు చెబుతున్నారు. పూల్ నీరు కొద్దిగా మురికిగా ఉంటే, సంక్రమణ ప్రమాదం ఉంది. ముఖ్యంగా చిన్నపిల్లల్లో ఈ ఇన్ఫెక్షన్ వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుందని నిపుణులు సూచిస్తున్నారు. మండుటెండలో స్నానం చేసిన తర్వాత ఆరోగ్యం విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని ఢిల్లీలోని ఆర్ఎంఎల్ ఆస్పత్రి సీనియర్ రెసిడెంట్ డాక్టర్ అంకిత్ కుమార్ చెబుతున్నారు. అలా చేయడం వల్ల మీ ఆరోగ్యానికి హాని కలిగించవచ్చు. స్విమ్మింగ్ పూల్‌లో స్నానం చేసే ముందు శరీరాన్ని హైడ్రేట్ చేయడం ముఖ్యం. దీని కోసం పుష్కలంగా నీరు తాగాలి. స్నానం చేసేటప్పుడు పూల్ నీటిని మింగవద్దు. ఇలా చేయడం వల్ల కడుపు సంబంధిత వ్యాధులు వస్తాయి. ఎందుకంటే పూల్ నీటిలో క్లోరిన్ ఉంటుంది. దీన్ని తాగితే కడుపులో ఇన్ఫెక్షన్ వచ్చే అవకాశం ఉంది. బయట సూర్యకాంతి లేదా వేడి వాతావరణం కారణంగా ఎప్పుడూ కొలనులో నేరుగా స్నానం చేయవద్దు. ఎందుకంటే ఇది శరీర ఉష్ణోగ్రతను ప్రభావితం చేస్తుంది. కొలనులో స్నానం చేసే ముందు కాసేపు నడిచి, కొలనులో కాళ్ళు పెట్టుకుని కూర్చోవాలి. ఇది మీ శరీర ఉష్ణోగ్రతను పూల్ నీటి స్థాయికి తగ్గిస్తుంది. ఇది స్నానం చేసే సమయంలో లేదా తర్వాత ఎలాంటి ఇబ్బందిని కలిగించదు. కొలనులో కొన్ని గంటల పాటు స్నానం చేస్తారని డాక్టర్ అంకిత్ వివరించారు. ఈ సమయంలో శరీర ఉష్ణోగ్రత తగ్గుతుంది. కానీ పూల్ ఓపెన్ స్కై కింద ఉంటే, సూర్యకాంతి కూడా పై నుండి వస్తూనే ఉంటుంది.

# కొబ్బరి నీళ్లు తాగితే కిడ్నీలో రాళ్లు బయటకు వస్తాయా..?



శరీరంలోని అతి ముఖ్యమైన అవయవాలలో కిడ్నీ ఒకటి. కిడ్నీ ఆరోగ్యం సరిగ్గా లేకపోతే శరీరంలోని వ్యర్థాలు బయటకు పోవు. ఫలితంగా ఆరోగ్యం మొత్తం చెడిపోతుంది.నేటి కాలంలో చాలా మంది కిడ్నీ స్టోన్ సమస్యలతో బాధపడుతున్నారు. కొన్ని సందర్భాల్లో ఈ సమస్యకు శస్త్రచికిత్స కూడా చేయించుకోవల్సి వస్తుంది. నేటి కాలంలో అనారోగ్యకరమైన జీవనశైలి, తప్పుడు ఆహారపు అలవాట్లు కిడ్నీలో రాళ్లకు కారణం అవుతున్నాయి. మీ కిడ్నీలోనూ రాళ్లు ఉంటే జంక్ ఫుడ్‌తో సహా అనేక ఆహారాలకు దూరంగా ఉండాలి. ప్రతిరోజూ కొన్ని ముఖ్యమైన పానీయాలు తీసుకోవడం అలవాటు చేసుకోవాలి. ఫలితంగా కిడ్నీలో రాయి పరిమాణం తక్కువగా ఉంటే మూత్రం ద్వారా బయటకు పోతాయి. నిపుణుల అభిప్రాయం ప్రకారం, మూత్రపిండాల్లో రాళ్లు ఉంటే ఎక్కువగా కొబ్బరి నీళ్లు తాగాలి. కొబ్బరి నీళ్లలో పొటాషియం, మెగ్నీషియం చాలా అధికంగా ఉంటాయి. ఇవి కిడ్నీలో రాళ్లను కరిగించడంలో సహాయపడతాయి.అందువల్ల కిడ్నీలో రాళ్లు ఉన్నవారు రెగ్యులర్ గా కొబ్బరి నీళ్లు తాగాలి. ఇందులోని పొటాషియం కిడ్నీలో రాళ్ల ప్రమాదాన్ని తగ్గిస్తుంది.



# రక్తసిక్తమైన కల్యాణ్‌రామ్ పిడికిలి

నందమూరి కల్యాణ్‌రామ్ 21వ సినిమాకు సంబంధించిన గ్లింప్స్‌ను ఎన్టీయార్ జయంతి సందర్భంగా మేకర్స్ విడుదల చేశారు. ప్రదీప్ చిలుకూరి దర్శకత్వంలో రూపొందుతోన్న ఈ చిత్రానికి అశోక్ వర్ధన్ ముప్పా, సునీల్ బసులు నిర్మాతలు. మంగళవారం విడుదల చేసిన గ్లింప్స్‌లో కల్యాణ్‌రామ్ చేతిని మాత్రమే మేకర్స్ రివీల్ చేశారు. చేతికి రుద్రాక్ష మాల.. చేతినిండా రక్తం.. బిగించి వున్న కల్యాణ్‌రామ్ పిడికిలి.. వీటిని ఈ గ్లింప్స్‌లో చూడొచ్చు. 'ద ఫిస్ట్ ఆఫ్ ఫ్రేమ్' కొటేషన్‌తో విడుదలైన ఈ గ్లింప్స్ ద్వారా కల్యాణ్‌రామ్ కేరక్టర్ ఇందులో ఎంత శక్తిమంతంగా ఉంటుందో దర్శకుడు చెప్పకనే చెప్పాడు. విజయశాంతి ఈ సినిమాలో కీలక పాత్ర పోషిస్తుండటం విశేషం. 'సరిలేరు నీకెవ్వరు' తర్వాత ఆమె చేస్తున్న సినిమా ఇదే. 'కర్తవ్యం' తరహాలో పవర్‌ఫుల్ డైనమిక్ పాత్రలో ఆమె కనిపించనున్నారని మేకర్స్ ప్రకటించారు. సోహైల్‌ఖాన్, సాయి మంజ్రేకర్, శ్రీకాంత్ ముఖ్యపాత్రలు పోషిస్తున్న ఈ చిత్రం షూటింగ్ ప్రస్తుతం హైదరాబాద్‌లో శరవేగంగా జరుగుతున్నది. ఈ చిత్రానికి కెమెరా: రామ్‌ప్రసాద్, సంగీతం: అజనీష్ లోకనాథ్, స్క్రీన్‌ప్లే: శ్రీకాంత్ విస్సా. నిర్మాణం: అశోక క్రియేషన్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్.




# బుల్గారీ.. నగలమారి!

సినీ ప్రేక్షకులకు పరిచయం అక్కర్లేని పేరు ప్రియాంక చోప్రా. బాలీవుడ్‌లో స్టార్ హాలీవుడ్‌లోనూ పలు సినిమాల్లో నటిస్తూ బిజీగా ఉంది. తనదైన స్టైల్ డ్రెస్సింగ్‌తో బీటౌన్‌లో ఎప్పుడూ హాట్ టాపిక్‌గా నిలిచే ప్రియాంక.. తాజాగా ఓ ఈవెంట్లో మెరిసి మరోసారి వార్తల్లో నిలిచింది. అత్యంత ఖరీదైన నెక్లెస్ ధరించిన ప్రియాంక ఆ ఈవెంట్‌కే స్పెషల్ అట్రాక్షన్‌గా నిలిచింది. రోమ్‌లో జరిగిన బుల్గారీ 140వ వార్షికోత్సవానికి హాజరైన ముద్దుగుమ్మ బ్రాండ్ క్లాసీ ఆభరణాలను ధరించింది. ఇప్పుడు ఆమె వజ్రాల కంఠాభరణం గురించి చర్చోపచర్చలు సాగుతున్నాయి. మొత్తం 200 క్యారెట్ల వజ్రాలతో తీర్చిదిద్దిన ఈ వజ్రాల నెక్లెస్ ధర దాదాపు రూ. 358 కోట్లని తెలిసి అందరూ అవాక్కవుతున్నారు. ఆ నెక్లెస్ చేయడానికి దాదాపు 2,800 గంటల సమయం పట్టినట్లు తయారీదారులు చెబుతున్నారు. మొత్తంగా అత్యంత ఖరీదైన వజ్రాల ఆభరణంతో తళుకులీనిన ప్రియాంక సోషల్ మీడియాలో టాప్ ట్రెండింగ్‌లో కొనసాగుతున్నది.

# మనమే వెడ్డింగ్ సాంగ్ లాంచ్ టైం ఫిక్స్

టాలీవుడ్ హీరో శర్వానంద్ నటిస్తోన్న తాజా చిత్రం మనమే. శ్రీరామ్ ఆదిత్య దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీ Sharwa35గా తెరకెక్కుతోంది. కృతిశెట్టి ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఈ మూవీ నుంచి వెడ్డింగ్ సాంగ్ తప్పా తప్పా అప్‌డేట్ అందించారు మేకర్స్. హీరోహీరోయిన్లపై వచ్చే ఈ సాంగ్‌ను మే 30న లాంచ్ చేయనున్నట్టు ప్రకటించారు. ఇప్పటికే విడుదల చేసిన టైటిల్ అనౌన్స్‌మెంట్ గ్లింప్స్ సినిమాపై అంచనాలు పెంచుతోంది. నిరీక్షణ దాదాపు ముగిసింది. ఈ సీజన్ బిగ్గెస్ట్ ఎంటర్‌టైనర్ మనమే జూన్ 7న విడుదల కానుందని ఇప్పటికే తెలియజేశారు మేకర్స్. మేకర్స్ లాంఛ్ చేసిన World Of Manamey వీడియో సినిమా ఎలా ఉండబోతుందో హింట్ ఇచ్చేసింది. ఈ మూవీని పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వప్రసాద్ తెరకెక్కిస్తున్నారు. ఈ చిత్రానికి ఏడిద రాజా అసోసియేట్ ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నారు. మలయాళ కంపోజర్ హేశమ్ అబ్దుల్ వహాబ్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నారు. శర్వానంద్ మరోవైపు Sharwa 36, Sharwa 37 సినిమాలు కూడా చేస్తున్నాడు. Sharwa 36కు అభిలాష్ రెడ్డి దర్శకత్వం వహిస్తుండగా.. మాళవికా నాయర్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. మీ హెల్మెట్లను పట్టుకోండి.. రైడ్ వైల్డ్‌గా ఉండబోతుందని చెప్పారు. సామజవరగమన ఫేం రామ్ అబ్బరాజు డైరెక్షన్‌లో Sharwa 37 చేస్తున్నాడు.



# బచ్చలమల్లి భావోద్వేగ ప్రయాణం

అల్లరి నరేశ్ కామెడీ రోల్స్ ఎక్కువ చేసినా.. తను జనాల మెప్పు పొందింది మాత్రం సీరియస్ పాత్రల్లోనే. ప్రాణం, నేను, గమ్యం, శంభో శివశంభో, నాంది, మహర్షి.. రీసెంట్‌గా వచ్చిన 'నా సామిరంగ'.. ఈ సినిమాలన్నింటిలో ఆయన చేసింది ఎమోషనల్ కేరక్టర్లే. అవే నటుడిగా అల్లరి నరేశ్‌ను ఓ స్థాయిలో నిలబెట్టాయి. ఈ కోవలోనే ఆయన చేస్తున్న సినిమా 'బచ్చల మల్లి'. 1990 కాలంనాటి భావోద్వేగ ప్రయాణంగా తెరకెక్కుతున్న ఈ సినిమాలో ఉద్వేగవంతమైన పాత్రలో అల్లరినరేశ్ కనిపించనున్నారు. సుబ్బు మంగదేవి దర్శకుడు. రాజేశ్ దండా, బాలాజీ గుత్తా నిర్మాతలు. ఈ సినిమా ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను మంగళవారం మేకర్స్ విడుదల చేశారు. ఈ పోస్టర్‌లో మునుపెన్నడూ చూడని మాస్ అవతారంలో, సీరియస్ లుక్‌తో అల్లరి నరేశ్ కనిపించారు. రిక్షామీద కూర్చుని సిగరెట్ తాగుతూ, మ్యాసీ హెయిర్, గడ్డంతో మాస్ ప్రేక్షకులకు మెచ్చేలా అల్లరి నరేశ్ లుక్ ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు. అమృత అయ్యర్ కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రంలో రోహిణి, రావు రమేశ్, అచ్యుత్‌కుమార్, బలగం జయరామ్, హరితేజ, వైవా హర్ష, ప్రవీణ్ ఇతర పాత్రధారులు. ఈ చిత్రానికి కథనం: విప్పర్తి మధు, కెమెరా: రిచర్డ్ ఎం.నాథన్, సంగీతం: విశాల్ చంద్రశేఖర్.



# బడ్జెట్‌తో అందరికీ మేలు కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్...?



న్యూఢిల్లీ : నరేంద్ర మోదీ ప్రభుత్వం గత పదేళ్లలో కేంద్ర బడ్జెట్‌ను.. ఖర్చుల రికార్డు నుంచి సంపద సమాన పంపిణీ విధానంగా మార్చిందని, సంస్కరణల వేగం పుంజుకుందని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ సోమవారం అన్నారు. భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా మార్చడం కొనసాగించడానికి ఇక నుంచి కూడా సంస్కరణలు కొనసాగిస్తామని ప్రకటించారు. కష్టపడి సంపాదించిన పన్ను చెల్లింపుదారుల డబ్బు విలువను, ప్రభావాన్ని ప్రభుత్వం గరిష్టంగా పెంచడం కొనసాగిస్తుందని హామీ ఇచ్చారు. ఇది అందరి ప్రయోజనాల కోసం సాధ్యమైనంత సమర్థంగా వినియోగమవుతుందని భరోసా ఇచ్చారు. మోదీ ప్రభుత్వం తన బడ్జెట్ పద్ధతులలో, సంఖ్యలలో పారదర్శకతకు ప్రాధాన్యతను ఇస్తుందని మంత్రి అన్నారు. "పారదర్శక బడ్జెట్ల వల్ల ఐఎంఎఫ్?, ప్రపంచ బ్యాంకు వంటి అంతర్జాతీయ సంస్థలు మనదేశాన్ని సానుకూలంగా చూస్తాయి. యూపీఏ ప్రభుత్వం -బడ్జెట్ రుణాలు, ఆయిల్ బాండ్ల జారీ ద్వారా లోటును దాచిపెట్టింది. రహస్యంగా భవిష్యత్ తరాలకు ఆర్థిక భారాన్ని బదిలీ చేసింది. బడ్జెట్ సంఖ్యలు అనుకూలంగా కనిపించేలా చేయడానికి అక్రమాలకు పాల్పడింది" అని సీతారామన్ 'ఎక్స్' (గతంలో ట్విట్టర్?) పోస్ట్‌లో పేర్కొన్నారు. పన్ను చెల్లింపుదారుల నుంచి సేకరించిన ప్రతి రూపాయిని తెలివిగా, సమర్థవంతంగా ఉపయోగించుకుంటామని నిర్మల చెప్పారు. బడ్జెట్ ప్రక్రియను, పద్ధతులను బలోపేతం చేయడానికి, పారదర్శకతను తీసుకురావడానికి ప్రభుత్వం అనేక సంస్కరణలను చేపట్టిందని మంత్రి చెప్పారు. బడ్జెట్ తేదీని ఫిబ్రవరి ఒకటో తేదీకి మార్చడం వల్ల ఎన్నో లాభాలు కలిగాయని ఆమె చెప్పారు. స్వయం ప్రతిపత్తి గల సంస్థలకు నిధుల విడుదల కోసం ట్రెజరీ సింగిల్ అకౌంట్ (టిఎస్ఎ)ని తీసుకురావడం వల్ల రూ. 15 వేల కోట్లకు పైగా ఆదా అయ్యాయని ఆమె వెల్లడించారు. తమ ప్రభుత్వం రాష్ట్ర, కేంద్రపాలిత ప్రభుత్వాల ద్వారా 108 కేంద్ర ప్రాయోజిత పథకాలను (సీఎస్?ఎస్?) నిర్వహిస్తోందని మంత్రి అన్నారు. 2024‌25 ఆర్థిక సంవత్సరానికి సుమారు రూ. 5.01 లక్షల కోట్ల బడ్జెట్ కాగా, రూ. 2023‌24 ఆర్థిక సంవత్సరానికి 4.76 లక్షల కోట్లు ఉందని పేర్కొన్నారు. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవడం, పారదర్శకతను పెంపొందించడం, వికసిత్? భారత్ కోసం ఇక నుంచి కూడా సంస్కరణలను కొనసాగించేందుకు మోదీ ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి నిర్మలా సీతారామన్? చెప్పారు.

## వృద్ధి తగ్గుతోంది..! మార్చి త్రైమాసికంలో 6.7 శాతమే..!





బెంగళూరు : పోలింగ్ ప్రక్రియ ముందు వరకు దూసుకుపోతున్నట్లు కనిపించిన ఆర్థిక వ్యవస్థలోని డొల్లతనం ఇప్పుడు బట్టబయలవుతోంది. ఐఎంఎఫ్‌తో పాటు వివిధ ఆర్థిక సంస్థలు 2023-24లోనూ భారీ వృద్ధి ఖాయమని తెలిపాయి. రిజర్వుబ్యాంకు ఆఫ్ ఇండియా 7 నుండి 7.5శాతం మధ్య వృద్ధి ఉంటుందని అంచనా వేసింది. ఈ అంచనాలపై అప్పటోనే అనుమానాలు వ్యక్తమైనాయి. పోలింగ్ ప్రక్రియ ముగింపునకు వచ్చిన ప్రస్తుత సమయంలో దానికి భిన్నమైన గణాంకాలు వెలుగులోకి వస్తున్నాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2024-25) లోనూ వృద్ధి అంతంతమాత్రమే అన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. తాజాగా అంతర్జాతీయ వార్తా సంస్థ రాయిటర్స్ విడుదల చేసిన నివేదిక ప్రకారం జాతీయ స్థూల ఉత్పత్తి వృద్ధి పతనం దిశలో ప్రయాణం చేస్తోంది. 'భారత ఆర్థిక వ్యవస్థ మందగించింది. డిమాండ్ లేమి కారణంగా జనవరి %-% మార్చి త్రైమాసికంలోని జిడిపి వృద్ధి 2023-24 ఆర్థిక సంవత్సరంలోనే అతి కనిష్ట స్థాయికి పడిపోనుంది. డిసెంబర్ త్రైమాసికంలోని పరిస్థితి పునరావృతమయ్యే అవకాశం లేదు.' అని స్పష్టం చేసింది. 2024 జనవరి %-% మార్చి త్రైమాసికంలో భారత వృద్ధి రేటు 6.7 శాతానికే పరిమితం కావొచ్చని రాయిటర్స్ పోల్‌లో నిపుణులు అంచనా వేశారు.

## ఇంట్రాడేలో సెన్సెక్స్ 76వేల మార్క్...!





**ముంబయి :** దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం ఇంట్రాడేలో ఆల్‌టైం రికార్డ్‌ను నమోదు చేశాయి. అంతర్జాతీయ మార్కెట్‌ల నుంచి సానుకూల సంకేతాలతో ఉదయం లాభాల్లో ప్రారంభమైన సూచీలు.. ఓ దశలో సెన్సెక్స్ 600 పాయింట్లు పైగా పెరిగి 76,010 గరిష్ట స్థాయికి తాకింది. నిఫ్టీ 22,900 ఎగువన నమోదయ్యింది. మధ్యాహ్నం సమయంలో అమ్మకాల ఒత్తిడి పెరగడంతో సెన్సెక్స్ తుదకు 20 పాయింట్లు నష్టపోయి 75,390 వద్ద ముగిసింది. నిఫ్టీ 24.65 పాయింట్లు తగ్గి 22,932.45 వద్ద నమోదయ్యింది. సెన్సెక్స్-30లో ఇండస్ ఇండ్ బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్, బజాజ్ ఫైనాన్స్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్, ఎల్అండ్‌టి షేర్లు అధికంగా లాభపడిన వాటిలో ముందు వరుసలో ఉన్నాయి. మరోవైపు విప్రో, ఎన్టీపీసీ, సన్‌ఫార్మా, మహీంద్రా అండ్ మహీంద్రా, ఐటిసి షేర్లు అధికంగా నష్టపోయిన వాటిలో ఉన్నాయి. బిఎస్ఇ మిడ్ క్యాప్ ఆల్ టైం హై 43,985 పాయింట్ల నుంచి 43,784 పాయింట్లకు పడిపోగా, స్మాల్ క్యాప్ ఇండెక్స్ సైతం ఆల్ టైం గరిష్టానికి దూసుకెళ్లి.. చివరకు 0.09 శాతం పతనంతో ముగిసింది.

## మైలేజ్ ఎక్కువగా రావాలంటే ఈ టిప్స్ తప్పక పాటించండి!



వివిధ అవసరాల నిమిత్తం ఎంతో ఉత్సాహంగా కారును కొనుగులు చేస్తారు. కానీ దాని మెయింటనెన్స్ లో మాత్రం చాలా పొరపాట్లు చేస్తారు. కారు కొనుగోలు చేసేవవరకు డ్రైవింగ్ ఎక్స్‌పీరియన్స్ ఉంటే పర్వాలేదు. కానీ కొత్త డ్రైవ్ చేసేవాళ్లు కారు టిప్స్ గురించి తప్పక తెలుసుకోవాల్సిన అవసరం ఉంది. ముఖ్యంగా కారు మైలేజ్ ఎక్కువగా ఇవ్వాలని కోరుకునేవారు మాత్రం వీటి గురించి తెలుసుకోవాలి. ఆ టిప్స్ ఏంటంటే? కారు కొనే మందు కొందరికి డ్రైవింగ్ గురించి తెలిసి ఉంటుంది. మరికొందరు కారు కొనుగోలు చేసిన తరువాత నేర్చుకుంటారు. అయితే ఎక్స్‌పీరియన్స్ ఉన్న వారు కారును ఎలా వాడాలో తెలుసుకొని వెహికల్ ను జాగ్రత్తగా చూసుకుంటారు. దీంతో ఎక్కువ కాలం మన్నికగా ఉంటుంది. ముఖ్యంగా ఎక్కువ మైలేజ్ ఇస్తుంది. కొత్తగా కారు నడిపేవారు ఇష్టమొచ్చిన రీతిలో డ్రైవింగ్ చేస్తుంటారు. దీంతో మైలేజ్ ఇవ్వకపోగా ఇంజిన్ త్వరగా దెబ్బతింటుంది. దీంతో తీవ్ర నిరాశకు గురవుతారు. కారు వాడే వారు తెలుసుకోవాల్సిన ప్రధాన విషయం హై రైడర్ చేసేవాళ్లు ఎక్స్ లేటర్, బ్రేక్ తక్కువ సార్లు ఉపయోగించేలా చూసుకోవాలి. అంటే ఒకే రీతిలో సాఫీగా వెళ్లాలి. దీంతో ఈ ప్రభావం ఇంజిన్ పై పడకుండా ఉంటుంది. గంటల తరబడి ఒకే చోట కారు ఆగినప్పుడు కారును ఆఫ్ చేయడం మంచిది. ఆన్ లోనే ఉంచడం వల్ల కారు వేడి కావొచ్చు. ముఖ్యంగా ట్రాఫిక్ లో ఆగినప్పుడు సైతం కారును ఆప్ చేయడం మంచిది. అలాగే ట్రాఫిక్ లో ముందున్న వాహనాలకు చాలా వరకు దూరంగా ఉండడం అలవాటు చేసుకోవాలి. కారు ఎక్సీలేటర్ ను వేగంగా పెడలింగ్ చేయడం వల్ల మైలేజ్ తగ్గే అవకాశం ఉంటుంది. హెచ్చు, తగ్గులు ఎక్కువగా ఉండడం వల్ల మైలేజ్ వ్యవస్థ దెబ్బతింటుంది. డ్రైవింగ్ కామన్ గా ఉండడం వల్ల మంచి మైలేజ్ వస్తుంది. కారు టైర్లు బాగా లేకపోవడం మైలేజ్ పై ప్రభావం పడుతుంది. కారు టైర్లు నాణ్యత లేకుండా ఉండడం వల్ల స్లో రన్ అవుతుంది. దీంతో మైలేజ్ తగ్గుతుంది. కారులోని ఏసీని వాతావరణాన్ని భట్టి ఉపయోగించుకోవడం అలవాటు చేసుకోవాలి. చల్లని వాతావరణంలోనూ ఏసీని ఆప్ చేసుకోవడం వల్ల మైలేజ్ ఎక్కువగా వచ్చే అవకాశం ఉంది.

## తమిళనాడులో గూగుల్ పిక్సెల్ ఫోన్ల తయారీ కేంద్రం.....?




వందల కోట్ల డాలర్ల పెట్టుబడులు పెడుతున్న గ్లోబల్ టెక్ దిగ్గజం గూగుల్.. భారత్‌లో స్మార్ట్ ఫోన్ల తయారీ యూనిట్ ఏర్పాటు చేయనున్నది. దక్షిణ భారత దేశంలో తమిళనాడు రాష్ట్రం నుంచి %-%గూగుల్ పిక్సెల్స్ 8-ఏ ఫోన్లను తయారు చేయడానికి కసరత్తు చేస్తున్నది. భౌగోళిక ఉద్రిక్తతల కారణంగా చైనా నుంచి ఇప్పటికే ఆపిల్ తన ఉత్పత్తుల మాన్యుఫాక్చరింగ్‌ను భారత్ వైపు మళ్లిస్తున్న నేపథ్యంలో గూగుల్ సైతం భారత్‌లో తన గూగుల్ పిక్సెల్ 8ఏ ఫోన్‌ను దేశీయంగా ఉత్పత్తి ప్రారంభానికి వేగంగా పావులు కదుపుతోందిని గూగుల్ వర్గాలు తెలిపాయి. %-%డెట్రాయిట్ ఆఫ్ ఇండియా%-% వైదొలిగిన తర్వాత తమిళనాడులో గూగుల్ స్మార్ట్ ఫోన్ల తయారీకి ముందుకు రావడం చారిత్రక పరిణామం అని, దీనివల్ల తమిళనాడు ప్రభుత్వానికి, ప్రజలకు మేలు కలుగనున్నదని భావిస్తున్నారు. తమిళనాడులో గూగుల్ స్మార్ట్ ఫోన్ల తయారీకి మాన్యుఫాక్చరింగ్ యూనిట్ ఏర్పాటు విషయమై అమెరికాలో గూగుల్ మేనేజ్‌మెంట్‌తో తమిళనాడు పరిశ్రమల శాఖ మంత్రి టీఆర్బీ రాజా, సీనియర్ అధికారులు చర్చలు జరిపారని సమాచారం. భారత్‌లో స్మార్ట్ ఫోన్ల తయారీ కోసం మాన్యుఫాక్చరింగ్ యూనిట్ ఏర్పాటు విషయమై గూగుల్ అధికారికంగా స్పందించలేదు. కానీ ఇంతకుముందే తమిళనాడులో మాన్యుఫాక్చరింగ్ యూనిట్ ఏర్పాటు చేయడానికి గూగుల్ ప్రణాళిక సిద్ధం చేసినట్లు మీడియాలో వార్తలొచ్చాయి. గతేడాదే తన పిక్సెల్ 8 స్మార్ట్ ఫోన్లను భారత్‌లోనే తయారుచేస్తామని గూగుల్ వెల్లడించింది.

## 2025 నాటికి అందుబాటులోకి ఎక్స్‌ఏఐ సూపర్‌కంప్యూటర్.....!

టెస్లా, స్పేస్‌ఎక్స్, ఎక్స్ వంటి కంపెనీల వెనకున్న మాస్టర్ మైండ్ ఎలన్ మస్క్ తన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ స్టార్టప్ ఎక్స్‌ఏఐను నెక్స్ట్ లెవెల్‌కు తీసుకెళ్లడంపై కసరత్తు వేగవంతం చేశారు. తన ఏఐ చాట్‌బాట్ గ్రోక్ కోసం 2025 నాటికి సూపర్‌కంప్యూటర్‌ను క్రియేట్ చేయాలని మస్క్ యోచిస్తున్నారు. ఇటీవల ఇన్వెస్టర్లతో వెల్లడించినట్టు ది ఇన్ఫర్మేషన్ రిపోర్ట్ తెలిపింది. ఈ అడ్వాన్స్‌డ్ మెషీన్ 2025 నాటికి పనిచేసేలా సూపర్‌కంప్యూటర్ తయారీ ప్రణాళికలతో మస్క్ ముందుకెళుతున్నారు. భవిష్యత్ ఏఐ మోడల్స్ కోసం జీపీయూ వాడకాన్ని విస్తృతం చేసేందుకు మస్క్ ప్రణాళికలు రూపొందించారు.



## మళ్లీ షాక్ ఇచ్చిన బంగారం ధరలు...!



నాలుగు రోజుల పాటు తగ్గుతూ వచ్చిన బంగారం ధరలు ఒక్కసారిగా షాక్ ఇచ్చాయి. వెండి ధరలు సైతం తగ్గినట్లే తగ్గి మరోసారి పెరిగాయి. అంతర్జాతీయ స్థాయిలో బంగారం స్పాట్ గోల్డ్ ఔన్స్ కు 2351 డాలర్ల వద్ద కొనసాగుతోంది. స్పాట్ సిల్వర్ ఔన్స్ 31.64 డాలర్ల వద్ద ట్రేడింగ్ అవుతోంది. ఈ నేపథ్యంలో దేశీయంగా బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయో చూద్దాం.. బులియన్ మార్కెట్ ప్రకారం.. మే28న ఓవరాల్ గా 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.66,650గా నమోదైంది. 24 క్యారెట్ల పసిడి 10 గ్రాములకు రూ.72,710 గా ఉంది. మే 27న 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం రూ.66,400తో విక్రయించారు. 10 గ్రాముల బంగారానికి సోమవారంతో పోలిస్తే మంగళవారం రూ.250 పెరిగింది. దేశంలోని ప్రధాన నగరాల్లో బంగారం ధరలు ఎలా ఉన్నాయో చూద్దాం.. న్యూఢిల్లీలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.66,810 ఉండగా.. 24 క్యారెట్ల గోల్డ్ రూ.72,870గా నమోదైంది. ఆర్థిక రాజధాని ముంబైలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం రూ.66,650 కొనసాగుతోంది. 24 క్యారెట్లు రూ.72,710 పలుకుతోంది. చెన్నైలో 22 క్యారెట్ల బంగారం 10 గ్రాములకు రూ.67,210 పలుకుతోంది. 24 క్యారెట్ల 10 గ్రాములకు రూ.73,320తో విక్రయిస్తున్నారు. బెంగుళూరులో 22 క్యారెట్ల బంగారం 10 గ్రాములకు రూ.66,650 పలుకుతోంది. 24 క్యారెట్ల 10 గ్రాములకు రూ.72,710తో విక్రయిస్తున్నారు. హైదరాబాద్ లో 22 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ.66,650తో విక్రయిస్తున్నారు. 24 క్యారెట్ల 10 గ్రాములకు రూ.72,710తో విక్రయిస్తున్నారు. బంగారం ధరలతో పాటు వెండి ధరలు పెరిగాయి. మంగళవారం ఓవరాల్ గా కిలో వెండి రూ.93,100గా నమోదైంది. సోమవారంతో పోలిస్తే మంగళవారం స్థిరంగా కొనసాగాయి. ఈ నేపథ్యంలో ప్రస్తుతం న్యూ ఢిల్లీలో కిలో వెండి రూ.93,100గా ఉంది.

# మోడీ ధ్యానాన్ని ప్రసారం చేస్తే ఇసికి ఫిర్యాదు: మమతా హెచ్చరిక



కబరుయిన్‌పూర్(ప బెంగాల్): తమిళనాడులోని కన్యాకుమారిలో ప్రధాని నరేంద్ర మోడీ చేపట్టనున్న ధ్యానాన్ని టివిలలో ప్రసారం చేస్తే ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేస్తామని పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ బుధవారం ప్రకటించారు. అది ఎన్నికల నియమావళి ఉల్లంఘన కిందకు వస్తుందని ఆమె తెలిపారు. లోక్‌సభ ఎన్నికల ప్రచారం ముగింపును పురస్కరించుకుని ప్రధాని నరేంద్ర మోడీ కన్యాకుమారిలో స్వామి వివేకానంద స్మారకార్థం నిర్మించిన వివేకానంద రాక్ మెమోరియల్ వద్ద గురువారం సాయంత్రం నుంచి 45 గంటలపాటు ధ్యానం చేయనున్నారు. ఆయన ధ్యానం చేసుకోవచ్చుని, కాని దాన్ని టివిలలో ప్రసారం చేస్తే ఇసికి ఫిర్యాదు చేస్తామని మమత తెలిపారు. ధ్యానం చేస్తుంటే ఎవరైనా కెమెరాలు తీసుకువెళతారా అని ఆమె ప్రశ్నించారు. పోలింగ్ రోజుకు, ప్రచారం ముగింపునకు మధ్య విరామ సమయంలో ప్రచారం చేసేందుకు ఇదో మార్గమని ఆమె ఆరోపించారు. ప్రతి ఎన్నికల చివరి దశ పోలింగ్‌కు ముందు 48 గంటల పాటు మోడీ ధ్యానం చేస్తున్నారని ఆమె వ్యాఖ్యానించారు. ఈసారి బిజెపి మళ్లీ అధికారంలోకి వస్తే ఏ రాజకీయ పార్టీ, ఎన్నికలు, స్వేచ్ఛ, మతం, మానవత్వం, సంస్కృతి ఏవీ మిగలవని ఆమె ఆరోపించారు. ఈ ఎన్నికల్లో పశ్చిమ బెంగాల్‌లో బిజెపి అత్యుత్తమ ఫలితాలను సాధిస్తుందన్న బిజెపి నాయకుల ప్రకటనలను ఆమె తిరస్కరించారు. వారికి బెంగాల్‌లో రసగుల్లా(సున్నా) దక్కుతుందని ఆమె ఎద్దేవా చేశారు. ఎన్నికల తర్వాత కేంద్రంలో ఇండియా కూటమి ప్రభుత్వం ఏర్పాటుకు టిఎంసి మద్దతు ఇస్తుందని మమత వెల్లడించారు. బెంగాల్‌లో సిపిఎం లేదా కాంగ్రెస్‌కు ఓటు వేయవద్దని ఆమె ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అది బిజెపికి లాభిస్తుందని ఆమె తెలిపారు. తాను కాంగ్రెస్‌ను బయటపడి తృణమూల్ కాంగ్రెస్‌ను స్థాపించకుండా ఉండి ఉంటే ఇప్పటికీ పశ్చిమ బెంగాల్‌లో సిపిఎంను ఓడించి ఉండేవారం కాదని ఆమె వ్యాఖ్యానించారు. బెంగాల్ నుంచి సిపిఎంను గద్దె దించేందుకు 34 ఏళ్లు పోరాడామని, దాన్ని సాధించగలిగిన తాము బిజెపిని కూడా ఓడించగలమని మమత ధీమా వ్యక్తం చేశారు. ఈ ఎన్నికలలో సిపిఎం, బిజెపి కొన్ని నియోజకవర్గాలలో రహస్య ఒప్పందాన్ని చేసుకున్నాయని ఆమె ఆరోపించారు. బెంగాల్‌లోని 9 లోక్‌సభ స్థానాలకు ఏడవ దశలో భాగంగా జూన్ 1న పోలింగ్ జరగనున్నది.

## రాహుల్ గాంధీపై విరుచుకుపడ్డ మధ్యప్రదేశ్ సిఎం



భోపాల్: కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీకి రాజకీయ అనుభవం శూన్యమని, ఆయన ప్రధాని నరేంద్ర మోడీ ముందు అగ్గిపుల్ల పాటి విలువ కూడా చేయరని మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ ఎద్దేవా చేశారు. లోక్‌సభ ఎన్నికల తర్వాత మోడీ ప్రభుత్వం అధికారాన్ని కోల్పోతుందంటూ రాహుల్ గాంధీ, ఆర్‌జెడి అధ్యక్షుడు లాలూ ప్రసాద్ చేస్తున్న వ్యాఖ్యలపై ఆయన మండిపడుతూ ఇంతకన్నా పెద అతి పెద్ద జోక్ ఉండదని వ్యాఖ్యానించారు. ప్రధాన మంత్రి కావాలని కలలు కంటున్న వయనాడ్ ఎంపి రాహుల్ గాంధీకి తన కంచుకోట ఉత్తర్ ప్రదేశ్‌లోని అమేథీ నుంచి పోటీ చేసే ధైర్యం లేదని పిటిఐ వార్తాసంస్థకు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో మోహన్ యాదవ్ విమర్శించారు. తన నాయనమ్మ ఇందిరా గాంధీలా రాహుల్ కూడా అనుభవం సంపాదించుకోవాలని మీరు భావిస్తున్నారా అన్న ప్రశ్నకు ఒక మంత్రిగా కాని పార్టీ అధ్యక్షుడిగా(పదవిని నిర్వహించడానికి ముందు) కాని రాహుల్‌కు ఎటువంటి అనుభవం లేదని, రాజకీయాలలో కూడా ఆయనకు ఎటువంటి అనుభవం లేదని మోహన్ యాదవ్ వ్యాఖ్యానించారు. రాహుల్ మాట్లాడే విధానం ప్రతిపక్ష స్థాయికి తగ్గట్టుగా ఉండదని, ముఖ్యంగా మోడీ వ్యక్తిత్వం ముందు సూర్యుడి ముందు దీపంలా కూడా ఉండదని మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి విమర్శించారు. ఆయన బలం అగ్గిపుల్ల విలువపాటి కూడా ఉండదని, కాని తనను తాను సూర్యుడి కాంతిలా ఆయన ఊహించుకుంటారని మోహన్ యాదవ్ ఆరోపించారు. ప్రధాని కావాలని ఆయన పగటి కలలు కంటున్నారని, అందుకు ఎవరూ అడ్డుచెప్పరని సిఎం వ్యాఖ్యానించారు. రాహుల్ గాంధీ రెండు పర్యాయాలు వైఫల్యం చెందారని 2014, 2019 ఎన్నికలను ప్రస్తావిస్తూ ఆయన విమర్శించారు.

## పుణె కారు ప్రమాదం కేసు: జువైనల్ బోర్డు సభ్యులపై విచారణ



పునె: పోర్ష్ కారును అత్యంత వేగంగా నడిపి ఇద్దరి ప్రాణాలను బలగొన్న మైనర్ బాలుని కేసులో తేలికగా బెయిల్ ఇవ్వడం వివాదాస్పదమై సంచలనం కలిగించిన సంగతి తెలిసిందే. ఇందులో జువైనల్ జస్టిస్ బోర్డు వ్యవహార శైలిపై మహారాష్ట్ర ప్రభుత్వం విచారణకు సిద్ధమైంది. ఈమేరకు మహిళా శిశు అభివృద్ధి శాఖ డిప్యూటీ కమిషనర్ నేతృత్వంలో ఐదుగురు సభ్యులతో ప్రత్యేక కమిటీ (సిట్) ని నియమించింది. బెయిల్ మంజూరుకు నిర్ణయం తీసుకున్న జువైనల్ బోర్డు అధిపతి డాక్టర్ ఎల్ఎన్ దన్వాడే పాత్రపై దర్యాప్తు చేయనున్నారు. మే 19న పుణె లోని కళ్యాణ్ నగర్ ఏరియాలో పోర్ష్‌కారును బాలుడు అత్యంత వేగంగా నడిపి మోటార్‌బైక్‌పై వెళ్తున్న ఇద్దరిని ఢీకొనడంతో వారు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. మృతులిద్దరూ ఐటీ ఉద్యోగులు. కారు నడిపిన 17 ఏళ్ల బాలుడు ఆ సమయంలో మద్యం సేవించి ఉన్నాడని పోలీస్‌లు చెప్పారు. ఆ తరువాత కొన్ని గంటలకు అరెస్ట్ అయిన బాలుడికి జువైనల్ బోర్డు బెయిల్ మంజూరు చేసింది. 300 పదాలతో వ్యాసరచన చేయమనడం, 15 గంటలు ట్రాఫిక్ పోలీస్‌లకు సాయం తదితర నిబంధనలతో తక్షణమే బెయిల్ మంజూరయింది. దీనిపై దేశ వ్యాప్తంగా విమర్శలు హోరెత్తాయి. దీంతో తిరిగి నిందితుడిని అదుపు లోకి తీసుకొని జైలుకు తరలించారు. ఈ కేసులో ఇప్పటికే పోలీస్‌లు, డాక్టర్లు నిందితుడికి సాయం చేశారని తేలడంతో ఇప్పుడు జువైనల్ బోర్డుపై ప్రభుత్వం దృష్టి పడింది. ఐదుగురు సభ్యులతో ఏర్పాటైన విచారణ కమిటీ దీనిపై దర్యాప్తు చేసి వచ్చేవారం మహిళా శిశు అభివృద్ధి శాఖకు నివేదికను సమర్పించనున్నది. ఈ బోర్డులో జ్యుడీషియరీ నుంచి ఒకరు, రాష్ట్ర ప్రభుత్వం నియమించిన మరో ఇద్దరు ఉంటారు. వీరు బెయిల్ మంజూరులో ఎంతవరకు నిబంధనల మేరకు వ్యవహరించారో కమిటీ విచారిస్తుందని డబ్లుసిడి కమిషనర్ ప్రశాంత్ నర్నవరే చెప్పారు. కాంగ్రెస్ మహారాష్ట్ర అధ్యక్షుడు నానా పటోలే మంగళవారం నాడు ఎమ్మెల్యే కుమారుడు ప్రమాదంలో చిక్కుకున్నారని, క్రాష్ తర్వాత శాసనసభ్యుడు పోలీసులతో టచ్‌లో ఉన్నారని, వైద్యులతో మాట్లాడి రక్త నమూనాలను మార్చమని కోరారని ఆరోపించారు. రాష్ట్రంలో పోలీసులు, రాజకీయ నాయకులు మరియు ధనవంతులు మరియు ప్రభావవంతమైన వ్యక్తుల మధ్య అనుబంధం ఉందని మిస్టర్ పటోలే పేర్కొన్నారు. పూణేలో ప్రముఖ బిల్డర్ అయిన యువకుడి తండ్రి మే 19న డాక్టర్ తవాడేతో కనీసం 14 సార్లు కమ్యూనికేట్ చేశాడని కూడా వెలుగులోకి వచ్చింది. వాట్సాప్, ఫేస్‌టైమ్ మరియు సాధారణ కాల్‌ల మార్పిడిలో ఉన్నాయి.

## నటి హేమకు బెంగళూరు పోలీసుల మరోసారి నోటీసులు



బెంగళూరు: టాలీవుడ్ నటి హేమకు మరోసారి బెంగళూరు పోలీసుల నోటీసులు జారీ చేశారు. రేవ్ పార్టీ కేసులో జూన్ 1న విచారణకు హాజరుకావాలంటూ సిసిబి పోలీసులు నోటీసులు జారీ చేశారు. బెంగుళూరు రేవ్ పార్టీలో ప్రముఖ తెలుగు నటి హేమతోపాటు పలువురు నటులు పాల్గొన్న సంగతి తెలిసిందే. నటి హేమ రక్త నమూనాల్లో డ్రగ్స్ తీసుకున్నట్టుగా తేలింది. దాదాపు 150 మంది రక్త నమూనాలను నార్కోటిక్ టీమ్ సేకరించి పరీక్షించింది ఈ రక్త నమూనాలో 59 మంది పురుషులు, 27 మంది మహిళలు.. మొత్తం 86 మందికి పాజిటివ్‌గా నిర్ధారణ అయినట్లు నార్కోటిక్ టీమ్ వెల్లడించింది. ఈ క్రమంలో నటి హేమ సోమవారం బెంగళూరు పోలీసుల ముందు హాజరు కావల్సి ఉంది. అయితే హేమ పోలీసుల ముందు హాజరు కాకుండా వారికి ఒక లేఖ రాశారు. తాను వైరల్ ఫీవర్‌తో బాధపడుతున్నానని చెప్పిన నటి హేమ ఇప్పుడు తాను విచారణకు హాజరు కాలేనని లేఖలో రాశారు. దీంతో మళ్లీ ఆమెకు పోలీసులు నోటీసులు జారీ చేశారు.


## గాజులరామారంలో కనిపించింది చిరుత కాదు అడవి పిల్లి



హైదరాబాద్: మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్ ప్రాంతం గాజులరామారంలోని కైసరనగర్ డబుల్ బెడ్ రూమ్ సమీపంలో అడవి పిల్లి కనిపించింది. అడవి పిల్లిని చిరుత పులి అనుకొని ప్రజలు భయాందోళనకు గురయ్యారు. డబుల్ బెడ్ రూమ్ కు సమీపంలో అటవీ ప్రాంతం ఉండడంతో పలు అడవి జంతువుల సంరక్షణకు ఫారెస్ట్ అధికారులు కంచె వేశారు. బుధవారం ఉదయం బుల్ బెడ్ రూంల సమీపంలోకి మచ్చలు గల పిల్లి కనిపించడంతో స్థానికులు అటవీ శాఖ అధికారులకు సమాచారం ఇచ్చారు. చిరుత పులి పోలికతో ఉండటంతో స్థానికులు కంగుతిన్నారు. స్థానికుల సమాచారం మేరకు అటవీ శాఖ అధికారులు అక్కడికి చేరుకొని అడవి పిల్లిని పట్టుకున్నారు. అది అడవి పిల్లి అని తేల్చడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. వింతగా కనిపించిన పిల్లిని చూసేందుకు స్థానికులు ఎగబడ్డారు. అడవి పిల్లిని బోనులో బంధించి అటవీ శాఖ అధికారులు తీసుకెళ్లారు.

## భగ్గుమంటున్న ఢిల్లీ...

### తొలిసారి 52.3 డిగ్రీల నమోదు



న్యూఢిల్లీ: దేశంలో ముఖ్యంగా ఢిల్లీ ప్రాంతంలో ఇదివరకెన్నడూ లేనంతగా అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. బుధవారం మధ్యాహ్నం 2.30 గంటల సమయంలో ముంగేష్‌పుర్‌లో 52.3 డిగ్రీల సెల్షియన్‌గా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయని వాతావరణ శాఖ వెల్లడించింది. భారత వాతావరణ విభాగం (ఐఎండి) ప్రాంతీయ అధిపతి కులదీప్ శ్రీవాస్తవ అత్యధికంగా ఉష్ణోగ్రతలు పెరగడానికి కారణాలు వివరించారు. రాజస్థాన్ నుంచి వీచే వేడిగాలుల తాకిడికి ఢిల్లీ శివారు ప్రాంతాలే మొదట గురవుతుంటాయని చెప్పారు. ఢిల్లీలోని కొన్ని ప్రాంతాలు ఇప్పటికే అత్యంత వేడితో అధ్వాన్నంగా తయారయ్యాయని, తీవ్రమైన వేడిగాలులకు మొదట బలయ్యేవి ముంగేష్‌పుర్, నారెల, నజఫ్‌గడ్, ప్రాంతాలని తెలిపారు. అనుకున్నదాని కన్నా తొమ్మిది డిగ్రీలు ఎక్కువగా ఉష్ణోగ్రత ఉండగా , రెండోరోజు మరింత ఎక్కువగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయని చెప్పారు. మంగళవారం నార్త్ వెస్ట్ ఢిల్లీ ప్రాంతంలో 49.9 డిగ్రీలుగా నమోదు కాదా, ఆ మరుసటి రోజే మరింతగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. 2002లో 49.2 డిగ్రీల వరకు రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదు కాగా, ఆ రికార్డును ఇప్పటి ఉష్ణోగ్రతలు అధిగమించాయి. బుధవారం సాయంత్రం ఢిల్లీలో కొద్దిగా వర్షం కురియడంతో తేమ స్థాయి పెరిగే అవకాశం ఉంది. 30 మిలియన్ జనాభా కలిగిన ఢిల్లీకి ఐఎండి హెల్త్ నోటీస్ జారీతో అప్రమత్తం చేసింది. అత్యధిక వేడికి జనం అస్వస్థులవుతారని, అన్ని వయస్కుల వారికి వడదెబ్బ తగిలే ప్రమాదం ఉందని హెచ్చరించింది. ఈ వేడిని భరించలేక ప్రజలు ఎయిర్‌కండిషనింగ్, ఫ్యాన్లు ఎక్కువగా ఉపయోగిస్తుండడంతో విద్యుత్ డిమాండ్ 8302 మెగావాట్లకు పెరిగింది. ఇక ఢిల్లీ పొరుగున ఉన్న రాజస్థాన్ లో ఫలోడిలో 51 డిగ్రీలు, 50.8 డిగ్రీలు , హర్యానాలో శిర్సాలో 50.3 డిగ్రీలు నమోదయ్యాయి. దక్షిణ రాజస్థాన్ జిల్లాలు బర్మెర్, జోథ్‌పూర్, ఉదయ్‌పూర్, సిరోహి, జాలోర్, ప్రాంతాల్లో 4 డిగ్రీలు తక్కువగా ఉష్ణోగ్రతలు ఉంటున్నాయి. అరేబియా సముద్రం నుంచి తేమతో కూడిన గాలులు వీస్తుండడమే దీనికి కారణం. వాయువ్యభారతం లోని వడగాలుల తగ్గుదల ప్రారంభానికి ఇది సంకేతమని చెబుతున్నారు. ఈ తగ్గుదల ప్రభావం ఉత్తర దిశగా విస్తరించి మే 30 నాటికి కొంత ఉపశమనం కలుగుతుందని అంటున్నారు. గురువారం నుంచి బంగాళాఖాతం నుంచి తేమతోకూడిన గాలులు వీచి ఉత్తర ప్రదేశ్‌లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు క్రమంగా తగ్గుతాయని అధికారులు భావిస్తున్నారు.

## బీజేపీ ఎంపీ బ్రిజ్ భూషణ్ కుమారుడి కారు బీభత్సం.. ఇద్దరు మృతి



లక్నో: మహిళా రెజ్లర్‌లను లైంగికంగా వేధించినట్లు ఆరోపణలున్న రెజ్లింగ్ ఫెడరేషన్ మాజీ చీఫ్, బీజేపీ ఎంపీ బ్రిజ్ భూషణ్ సింగ్ కుమారుడు కాన్వాయ్‌లోని కారు ఒక బైక్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఇద్దరు యువకులు మరణించారు. ఒక వృద్ధురాలు తీవ్రంగా గాయపడింది. ఉత్తరప్రదేశ్‌లోని గోండాలో ఈ సంఘటన జరిగింది. బుధవారం ఉదయం బ్రిజ్ భూషణ్ కుమారుడు కరణ్ భూషణ్ సింగ్ కాన్వాయ్‌లోని ఎస్‌యూవీ ఎదురుగా వస్తున్న బైక్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బైక్‌పై ఉన్న 17 ఏళ్ల రెహాన్, 24 ఏళ్ల షాజాద్ మరణించారు. రోడ్డు వద్ద ఉన్న 60 ఏళ్ల సీతా దేవి గాయపడింది. కాగా, ఈ సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. డ్రైవర్‌ను అరెస్టు చేసి ఎస్‌యూవీని స్వాధీనం చేసుకున్నారు. మృతదేహాలను పోస్ట్‌మార్టం కోసం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మరోవైపు ప్రమాదం జరిగిన సమయంలో కరణ్ భూషణ్ సింగ్ ఆ కాన్వాయ్‌లో ప్రయాణించాడా లేదా అన్నది నిర్ధారణ కాలేదు.

Printed, Published and owned by **VISHWANATH V**, Printed at S A Printers D No 3 92 Shed No 2, Sy No 45 and 49, Sadashiv Nagar Narapally Village, Ghatkesar Mandal, Medchal - Malkajgiri District, Telangana - 501301.
and Published from D.No. 5-87, Near Gandhi Statue, Aliyabad, Shamirpet (M) - 500 078, Medchal-Malkajgiri District, Telangana State.
Editor : **VISHWANATH V**, **RNI Regd. No. TELTEL/2023/86207**, Phone No. 8977598262, Email Id : reportervishwanath@gmail.com